بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ   نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ   وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR

Qadian

సంపాదకులు:
సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు:
ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 42
వార్షిక చందా 575/-రూ॥

www.akhbarbadrqadian.in

21 అక్టోబర్, 2021 క్రీ, శ.   21 ఇఖా, 1400 హి, శ.

14 రబీఉల్ అవ్వల్ 1443 హి, ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

یٰۤاَیُّہَا الَّذِیۡنَ اٰمَنُوۡۤا اِنَّمَا الۡخَمۡرُ وَالۡمَیۡسِرُ وَالۡاَنۡصَابُ وَالۡاَزۡلَامُ رِجۡسٌ مِّنۡ عَمَلِ الشَّیۡطٰنِ فَاجۡتَنِبُوۡہُ لَعَلَّکُمۡ تُفۡلِحُوۡنَ

అనువాదం: ఓ విశ్వాసులారా! మధ్యపానము, జూదము, విగ్రహారాధన, బాణాలతో అదృష్టమును పరీక్షించుట ఇవన్నియు అపవిత్రమైన షైతాన్ కార్యములు. కనుక మీరు విజయులగుటకు వాటి నుండి పూర్తిగా దూరముండుడు.

(మా ఇదాహ్: 91)

సంపూర్ణ స్థాయిలో సత్యతను అవలంభించడం, సత్యత పట్ల అభిమానంను కల్గియుండడం వంటివి అలవర్చుకున్నప్పుడే అతడు సత్యవంతుడు అని పిలువబడుతాడు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### స్వత్యత యొక్క స్థాయి:-

సత్యత వైభవోపేతమైన లక్షణం. అనగా సత్య మార్గంలో పూర్తిగా లీనమైపోవడం. సంపూర్ణ స్థాయిలో సత్యతను అవలంభించడం, సత్యత పట్ల అభిమానంను కల్గియుండడం వంటివి అలవర్చుకున్నప్పుడే అతడు సత్యవంతుడు అని పిలువబడుతాడు. ఇది ఎంత గొప్ప స్థాయి అనగా ఏ వ్యక్తి అయితే ఈ స్థాయికి చేరుకుంటాడో అతడు అన్ని రకాల నిదర్శనాల మరియు సన్మార్గముల సమ్మేళనంగా కనిపిస్తుంటాడు. వాటిని సాధించుటకు ప్రయత్నించు వారు ఏ విధముగానైతే అద్దం సూర్యుని కిరణాలను తనపై భింభింపజేసుకొని ప్రతిభింభిస్తుందో అదే విధముగా సత్యవంతుడు సంపూర్ణమైన సత్యనిదర్శనాలను ఆకర్షించుకునే స్థాయి చేరుకుంటాడు.

సంపూర్ణ సత్యతను సాధించు తత్వం:-

సంపూర్ణ సత్యతను సాధించు తత్వమేమనగా, ఎప్పుడైతే మానవుడు తన బలహీనతను, నిస్సహాయతను గమనించి, తన శక్తి సామర్థ్యం మేరకు ఇయ్యాక నఅబుదూ అని పలుకుతూ, సత్యతను అలవర్చుకొని, అసత్యాన్ని వీడుతాడో, ఆపై అసత్యానితో ముడిపడి ఉన్న అన్ని రకాల చెడులను, అపవిత్రతల నుండి దూరముగా పారిపోతాడో, ఆపై ఎన్నడు అబద్దం పలుకను అని, అబద్ద సాక్ష్యాన్ని ఇవ్వను అని, ఉద్రేకమునకు గురైనప్పుడు కూడ ఎలాంటి అసత్య పదాలను ఉచ్చరించనని వాగ్దానం చేసుకొని, చెడు ఉద్దేశంతోగాని, మంచి చేయాలనే ఉద్దేశంతోగాని, చెడును దూరం చేయడానికి గాని, ఏ స్థితిలోనైన, ఏ విధముగానైన అబద్దమును పలుకకూడదని బలంగా నిశ్చయించు కోవాలి. అప్పుడు అతడు చేసిన వాగ్దానం ఇయ్యాక నఅబుదూ పై ఒక ప్రత్యేక ప్రభావంను చూపుతుంది. ఆ ఆచరణ అత్యంత గొప్ప ఆరాధనగా భావించ బడుతుంది. ఇయ్యాక నఅబుదూ తరువాత వ ఇయ్యాక నస్తయీన్ ఉన్నది. అప్పుడు ఆ పదం అతని నోటి నుండి ఉచ్చరించబడిన లేక ఉచ్చరించబడకున్నా కూడ అల్లాహ్ తాలా అనుగ్రహాల, సత్యతల, సన్మార్గపు చెలిమల ప్రారంభమైనందున అతడు అట్టి మానవునికి తప్పకుండా సహాయం అందించును. సత్య సాధనకు చెందిన ఉన్నతమైన విధానాలను, వాస్తవాలను అతనిపై తెరుచును. సాధారణముగా చెప్పుకునే విషయమేమనగా, మంచి విధానాలను అనుసరించే వ్యాపారి, నిజాయితిని, న్యాసవంతమును అవలంభిస్తూ అతడు ఒక్క రూపాయితో వ్యాపారం ప్రారంభించిన కూడ అల్లాహ్ తాలా ఆ ఒక్క రూపాయికి బదులుగా లక్షల రూపాయలను అందిస్తాడు. (మల్ఫూజాత్ సంపుటి 1, పుట 331, ప్రచురణ ఖాదియాన్ 2018).

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### యాచించడం ఉత్తమం కాదు :-

(1473) హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం నాకు వజీఫా (పింఛను)ను మంజూరు చేసిన సమయంలో నేను వారితో ఓ హుజూర్ ! నా కంటే ఎక్కువ అవసరం ఉన్నవారికి మంజూరు చేయండి అని అన్నాను. అందుకు హుజూర్ (స) నాతో ఇలా అన్నారు. నీవు కోరుకుండానే, నీవు అభ్యర్థించకుండానే ఎప్పుడైన నీకు ఏదైనా లభించినచో దానిని నీవు స్వీకరించుము. ఒకవేళ లభించినచో దానిని సాధించుకోవడం కోసం నీ మనస్సును అడ్డదారులు తొక్కకుండా చూసుకొనుము.

(1474) హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్హు ఈ విధముగా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. మానవులు ఎదుటి మానవులను పదే పదే యాచిస్తుంటారు. చివరికి వారు ప్రళయ దినమున కూడ వారు యాచించు స్థితిలోనే చేరుకుంటారు. అప్పుడు వారి ముఖములో ఏ కొంచం మాంసం ముద్ద కూడ ఉండదు.

(సహి బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008).

సయ్యదినా హజ్రత్ ముస్లేహ్‌మౌవూద్ రజియల్లాహ్ అన్హు అల్ హజర్ అధ్యాయపు 26వ సూక్తి “వ ఇన్న రబ్బక హువ యహ్షురుహం ఇన్నహు హకీమున్ అలీమ్ అనగా నిశ్చయముగా నీ ప్రభువు వారిని తప్పకుండా ఏకం చేయును. అతడు నిశ్చయముగా వివేకవంతుడు, అందరి కంటే ఎక్కువ తెలిసినవాడు” ను విశ్లేషిస్తూ ఇలా తెలిపారు.

హషర్ అనగా ఏకం చేయడం. ఈ అర్థం రీత్యనే హషర్ అనే పదాన్ని మరణం తరువాత లభించు జీవితం కొరకు ఉపయోగిస్తుంటారు. ఎందుకనగా ఆ రోజు పూర్వీకులను, తదుపరి మానవులందరిని సమావేశ పర్చుడం జరుగుతుంది. అంతేగాకుండా హషర్ అనే పదాన్ని ప్రవక్తల ద్వారా ఈ ప్రపంచంలో ఏకం చేయబడే సమాజం కొరకు కూడ ఉపయోగిస్తుంటారు. అనగా జాతి మొత్తాన్ని అన్ని రకాల విభేధాలు, తగాదాల నుండి వేరుచేసి ఐక్యమత్యం అనే దారంతో గ్రుచ్చి అలంకరించబడుతుంది.ఏ ప్రవక్త కూడ ఇలాంటి హషర్‌ను నిర్వహించ కుండా తిరిగి వెళ్ళలేదు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంను చూడండి. ఎలాంటి హషర్ నిర్వహించబడిందో అర్థమవుతుంది. భిన్నాభిప్రాయాలు కల్గిన వారందరిని ఒకే త్రాటిపై ఏకం చేయడం జరిగింది. ఈ ఐక్యతను ఆపై ప్రపంచ వ్యాప్తముగా వ్యాపింప జేయడం జరిగింది. ఈ సూక్తిలో ఈ రెండు రకాల సమ్మేళనములను గూర్చి తెలియ జేయడమైనది. ప్రాపంచిక సమ్మేళనం ను మనం ఈ విధముగా పరిగణలోకి తీసుకోవచ్చును. ఈ రోజు నిశ్చయముగా నీ జాతి ప్రజలు నీకు వ్యతిరేకముగా ఉన్నారు. కాని ఒకరోజు తప్పకుండా వారందరిని నీ చేతుల మీదుగా ఏకం చేయడం జరుగుతుంది. హకీం మరియు అలీం విశిష్టతల ద్వారా తెల్పు విషయమేమనగా, ఈ సమ్మేళనం వెంటనే జరిపినచో అది విజ్ఞతకు భిన్నం అనబడుతుంది. వెంటనే ప్రజలు ఏకం కాగలరు. అల్లాహ్ తాలా వారి మనస్సులను ప్రభావితం చేసి వారిని బలవంతముగానైన ముసల్మానులుగా మార్చవచ్చును. కాని దాని వలన ఏం ప్రయోజనం లభిస్తుంది?. ఇలా ముసల్మానులుగా మార్చబడిన వారు ఎలాంటి బహుమతులకు అర్హులుగా నిలువరు. అలా చేసినచో ఆధ్యాత్మిక శక్తి సామార్థ్యములు గలవారు ప్రవక్తలను ప్రారంభ దశలోనే గుర్తించి విశ్వచించుతారు. అలాంటప్పుడు వారికి మరియు బలహీనులకు మధ్య ఎలాంటి ప్రత్యేకత ఉండదు. ఒకవేళ అలాగే జరిగినచో మరి హజ్రత్ అబూబకర్ రజి మరియు అబూ జహల్‌కు మధ్య ఎలాంటి ప్రత్యేకత ఉంటుంది?. అందరు ఒకేసారి ముసల్మానులైనచో ప్రపంచానికి హజ్రత్ అబూబకర్ రజి శక్తి సామార్థ్యములను గూర్చి, అబూజహల్ యొక్క అసమర్థతలను గూర్చి ఎలా తెలుస్తుంది. కావున ఇలా వ్యవహరించడం నిశ్చయముగా విజ్ఞతకు వ్యతిరేకమే అవుతుంది. (తదుపరి సంచికలో)


జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోప్రైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. దిమిష్కస్‌ను జయించిన తరువాత అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను దిమిష్కస్‌లో బఅలబక్ మరియు హమీస్ ప్రాంతాల మధ్య ఉన్నటువంటి ఒక సువిశాలమైన రాజ్యంగా పేరొందిన బిఖాఅ యుద్ధానికి పంపారు. ఈ రాజ్యంలో అనేక నగరాలు ఉన్నాయి. వారు ఆ రాజ్యాన్ని కూడ జయించారు.

ఫిహల్ అనే మరొక నగరం కూడ ఉన్నది. ఆ నగరం హిజ్రి 14వ సంవత్సరంలోనే జయించబడింది. తబరియ్యా వాసులకు బైసాన్ వారి ఓటమి మరియు వారి చేసుకున్న ఒప్పందంను గూర్చి తెలియగానే వారు అబూ అల్ అవర్‌తో తమను షురాహబీల్ సన్నిధికి తీసుక వెళ్ళాలి అనే నిబంధనలతోనే ఒప్పందము కుదుర్చుకున్నారు.

మరల హిమస్ విజయం: ఇది హిజ్రి 14వ సంవత్సరంలో జరిగింది. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హిమస్ వైపు ముందుకు వెళ్ళారు. ఇది సిరియా దేశపు ప్రముఖ నగరం. యుద్ధపరంగా మరియు పాలన పరంగా దీనికో ప్రత్యేకత ఉన్నది. సిరియా దేశంలో ఈ హిమస్ నగరం హలబ్ మరియు దిమిష్కస్‌ల మధ్యలో ఉంటుంది. హిమస్‌లో ఒక పెద్ద విగ్రహం ఉన్నది. దానిని సందర్శించు కోవడం కోసం సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజలు అక్కడికి వచ్చేవారు. ఆ విగ్రహానికి పూజారిగా ఉండేవారు చాలా గర్వముగా భావించబడేవారు.

మరల మర్‌జుర్రూమా విజయం. ఆ సంవత్సరమే మర్‌జుర్రూమా యుద్ధం జరిగింది. ఈ మర్‌జుర్రూమా నగరం దిమిష్కస్‌కు సమీపంలో ఉన్నటు వంటి ఒక నగరం. ఆ తరువాత లాజికియ్యా నగరం జయించబడింది. ఈ విజయం కూడ హిజ్రి 14వ సంవత్సరంలోనే లభించినది.

మరల ఖైసారియా విజయం. ఇది కూడ హిజ్రి 15వ సంవత్సరంలోనే లభించినది. ఖైసారియా సిరియా దేశపు సముద్రపు అంచున ఉన్నటు వంటి ఒక నగరం. తబరియా నుండి 3 రోజుల ప్రయాణ దూరంలో ఉన్నది. ఈ యుద్ధం జరిగిన సంవత్సరంను గూర్చి మనకు భిన్న కథనాలు లభిస్తాయి. ఒక కథనములో హిజ్రి 15వ సంవత్సరం అని గలదు. మరొక కథనములో హిజ్రి 16వ సంవత్సరం అని గలదు. మూడవ కథనములో హిజ్రి 19వ సంవత్సరం అని గలదు. నాలుగవ కథనము ప్రకారం హిజ్రి 20వ సంవత్సరం అని గలదు.

ఈ ఖైసారియా నగరం సిరియా దేశ సముద్రపు అంచున గలదు. ఫలస్తీన్ జిల్లాలలో ఈ నగరం లెక్కించబడుతుంది. నేడు ఈ నగరం పాడుబడిపోయింది. కాని ఆ కాలంలో చాలా గొప్ప నగరం. బలాజరి పేర్కొన్న విషయంను చూసినచో ఆనాడు ఆ నగరంలో 300ల వీధులు ఉండేవి. ఈ నగరాన్ని కాపాడడానికి చాలా పెద్ద సైన్యాన్ని నియమించారు. ఈ నగరంలో క్లిష్టమైన మరియు పటిష్టమైన రాజ్య సరిహద్దుతో కూడిన కోటగోడలున్నాయి.

ఈ ఘటన మరియు ప్రస్తావనలు ఇక ముందు కూడ కొనసాగును. ప్రస్తుతం ఇప్పుడు నేను కొందరు మృతులను గూర్చి తెలియజేస్తూ, జుమా నమాజ్ తరువాత వారి జనాజ నమాజ్‌లను కూడ చదివిస్తాను. అల్లాహ్ తఆలా మృతులతో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! నమాజ్ తర్వాత నేను వీరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ (క్రీ.శ 10 సెప్టెంబర్ 2021, ( 10 తబూఖ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ తాలా అన్‌హు కాలంలో జరిగిన యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుచున్నది. చారిత్రక పుటలను తిప్పి చూసినచో మనకు తెలియునదేమనగా, హజ్రత్ అబూబకర్ రజి ఖిలాఫత్ కాలంలో దిమిష్కస్ ముట్టడి చాలా కాలం వరకు కొనసాగింది. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందిన కొన్ని రోజులకు ముసల్మానులకు ఆ యుద్ధంలో కూడ విజయం లభించినది. మొత్తానికి ఈ యుద్ధానికి సంబంధించిన వివరాలు హజ్రత్ అబూబకర్ రజి కాలానికి చెందినవి కావున హజ్రత్ అబూబకర్ రజి ప్రస్తావనలో ఈ యుద్ధంను గూర్చి చెప్పబడును. ఇన్షా అల్లాహ్. దిమిష్కస్‌ను జయించిన తరువాత ఎదురైన సంఘటనలను ఇక్కడ తెల్పుచున్నాను.

దిమిష్కస్‌ను జయించిన తరువాత అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను దిమిష్కస్‌లో బఅలబక్ మరియు హమీస్ ప్రాంతాల మధ్య ఉన్నటువంటి ఒక సువిశాలమైన రాజ్యంగా పేరొందిన బిఖాఅ యుద్ధానికి పంపారు. ఈ రాజ్యంలో అనేక నగరాలు ఉన్నాయి. వారు ఆ రాజ్యాన్ని కూడ జయించారు. కావున వారిని మరొక యుద్ధం కోసం ముందుకు పంపించారు. మైసనూన్ పేరు గల ఒక చెలిమ వద్ద రోమన్‌లు మరియు శత్రువులు ఎదురెదురు పడ్డారు. ఫలితముగా యుద్ధం జరిగింది. అనుకోకుండా సిన్నాన్ అనే ఒక రోమన్‌ల వ్యక్తికి బేరూత్ వెనుక భాగం నుండి ముసల్మానులపై దాడి చేయు అవకాశం లభించింది. ఫలితముగా అతడు చాలా పెద్ద సంఖ్యలో ముసల్మానులను హత్యచేశాడు. ఈ బేరూత్ అనేది సముద్రపు అంచున ఉన్నటు వంటి సిరియా దేశపు ఒక ప్రముఖ నగరం. ముసల్మానులు అధిక సంఖ్యలో హత్య చేయబడినందులకే ఆ చెలిమ పేరు అయిను షుహదా అని పేరు గాంచింది. అబూ ఉబైద్ రజి దిమిష్కస్‌కు యజీద్ బిన్ అబూ సుఫ్యాన్‌ను తమ ప్రతినిధిగా నియమించారు. అప్పుడు యజీద్ దిహ్యా బిన్ ఖలీఫాను ఒక చిన్న పాటి యుద్ధం కోసం తద్‌మూర్‌కు పంపించారు. తద్వారా అక్కడ కూడ విజయ మార్గమును ఏర్పాటు చేయాలని భావించారు. ఈ తద్‌మూర్ కూడ సిరియా దేశపు చాలా ప్రముఖ నగరం. ఈ నగరం హలబ్ నగరం నుండి 5 రోజుల ప్రయాణపు దూరంలో గలదు. ఇక్కడ ప్రస్తావించ బడుచున్న యజీద్ హజ్రత్ అబూ సుఫ్యాన్ కుమారుడు.

అదే విధముగా అబూ జహర్‌అఖ్‌రీ గారిని బసినియ్యా మరియు హౌరాన్ రాజ్యాల వైపు పంపించాడు. కాని అక్కడి ప్రజలు శాంతియుతముగా ఒప్పందమును కుదుర్చు కున్నారు. బసినియ్యా దిమిష్కస్ సమీపంలో ఉన్నటు వంటి ఒక నగరం పేరు. హౌరాన్ కూడ దిమిష్కస్ యొక్క చాలా విశాలమైన రాజ్యం. అందులో అనేక నగరాలు, చాలా అధికముగా వ్యవసాయ భూములు ఉన్నాయి. షుర్‌హబీల్ బిన్ హస్నా రజియల్లాహు తాలా అన్‌హు అర్దన్ రాజధాని అయినా తబ్రీయాను వదిలి మిగిలిన రాజ్యం మొత్తాన్ని యుద్ధం చేసి జయించారు. తబ్రీయా ప్రజలు ఒప్పందం చేసుకున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి బిఖాఅ ప్రాంతాన్ని జయించి విజయానందంతో వెనుదిరిగారు. బఅల్‌బక్ వారు కూడ వారితో ఒప్పందం కుదుర్చుకున్నారు. కావున వారు ఆయా ప్రజలతో లిఖిత పూర్వకముగా ఒప్పందం చేసుకున్నారు. (సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి షఖ్షియ్యత్ అవుర్ కారునామే ముహమ్మద్ సేలాబి, పుట 730, మక్తబల్ ఫుర్ఖాన్ ఖాన్ ఘడ్) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట 402,557,623) ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 20, 364) బఅల్ బిక్ కూడ దిమిష్కస్‌కు మూడు రోజుల ప్రయాణ దూరంలో ఉన్నది. (ఇది చరిత్రలో పేర్కొని ఉన్నది.) చాలా పురాతనమైన నగరం.

(ముఅజముల్ బల్దాన్ సంపుటి 1, పుట537-538)

ఇక్కడ రోజుల ప్రయాణం అనగా ఆ కాలంలో ప్రయాణించడానికి వాడే వాహనాలను దృష్టియందుంచుకొని తెల్పడం జరుగుతుంది. అనగా ఒంటెలు, గుర్రాలు మొ॥నవి.

ఫిహల్ అనే మరొక నగరం కూడ ఉన్నది. ఆ నగరం హిజ్రి 14వ సంవత్సరంలోనే జయించబడింది. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి ఈ విధముగా లేఖ వ్రాసారు. హర్కిల్ హిమస్‌లో ఉన్నట్లు, అక్కడి నుండి దిమష్కస్‌కు సైన్యాన్ని పంపుచున్నట్లు నాకు తెలిసింది. కావున ముందుగా ఫిహల్ దాడి చేయాలా? లేదా దిమిష్కస్‌పై దాడి చేయాలా? నాకు అర్థం కావడం లేదు. ఫిహల్ కూడ సిరియా ప్రాంతానికి చెందిన ఒక నగరపు పేరు. అందుకు హజ్రత్ ఉమర్ రజి లిఖిత పూర్వకముగా ఈ విధముగా సమాధానం పంపించారు. ముందుగా దిమిష్కస్‌పై దాడి చేసి,దానిని జయించండి. ఎందుకనగా అది సిరియా దేశ రాజధాని. పైగా ఆ ప్రాంతము సిరియా కోట గోడలుగా నిలిచాయి. అదే విధముగా ఫిహల్ వైపు కూడ ఒంటె లేదా అశ్వదళ సైన్యాన్ని పంపించుము . ఆ సైన్యం ఇతర ప్రాంతాల నుండి సైన్యం రాకుండా అడ్డుపడుతుంది. ఒకవేళ దిమిష్కస్ కంటే ముందుగా ఫిహల్‌ను జయించినచో చాలా మంచిది. లేనిచో దిమిష్కస్‌ను జయించిన తరువాత కొంత సైన్యాన్ని దిమిష్కస్‌లో వదిలి మిగిలిన సైన్యాన్ని నాయకులను తీపుకొని ఫిహల్ వైపు వెళ్ళుము. ఒకవేళ అల్లాహ్ తాలా మీకు ఫిహల్‌ను జయించు భాగ్యమును కల్పించినచో ఖాలిద్ మరియు నీవు ఇరువురు కలసి హిమస్ వైపు ముందుకు వెళ్ళుము. అదే విధముగా షురహబీల్ మరియు అమర్‌లను ఉర్దన్ మరియు ఫలస్తీన్‌ల వైపు పంపించుము. హజ్రత్ ఉమర్ రజి ఉత్తరం అందడం తోనే హజ్రత్ అబూ ఉబైదహ్ రజి వెంటనే సైన్యంలో ఉన్నటు వంటి ప్రముఖ 10 ఉన్నతాధికారులను ఫిహల్

పంపించారు. వారిలో అబుల్ అవర్ సుల్మీ కూడ ఉన్నారు. ఆపై స్వయముగా ఖాలిద్ బిన్ వలీద్ రజితో కలసి దిమిష్కస్ వైపు బయలు దేరినారు. రోమి సైనికులు ముసల్మాను సైనికులు తమ వైపు రావడంను చూసి తమ కోటల చుట్టు ప్రక్కలను బుహైరహ్, తబరియా మరియు ఉర్దన్ నది నీటిని వదిలిపెట్టారు. ఫలితముగా నేలంతయు బురద బురదగా మారిపోయింది. ఆ బురదను దాటి వెళ్ళడం ముసల్మానులకు ఇబ్బంది కరముగా మారిపోయింది. (సయ్యదినా ఉమర్ ఫారూఖ్ ఆజమ్ రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 194-195, ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్) (అల్ ఫారూఖ్ రచయిత షిబ్లీ నుఅమానీ, పుట 114, దారుల్ ఇషాఅత్ కరాచి 1991) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 268).

మొత్తానికి హర్కిల్ ఏ సైన్యాన్నైతే దిమిష్కస్ వైపు పంపించారో ఆ సైన్యం కూడ దిమిష్కస్‌కు చేరుకోలే పోయింది. నీటిని వదలడం వలన నలువైపుల ఉన్న మార్గలన్ని మూసుకపోయాయి. అయినా కూడ ముసల్మానులు అక్కడే తిష్ట వేసి కూర్చున్నారు. ముసల్మానుల సంకల్పంను చూసి క్రైస్తవులు ముందుకు వచ్చి ఒప్పందము చేసుకొనుటకు సుముఖతను చూపారు. ఈ క్రమంలోనే రాయబారిగా ఎవరినైన పంపించమని అబూ ఉబైదహ్ రజికు సందేశాన్ని పంపారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజిను రాయబారిగా పంపించారు. హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి వారికి ఇస్లామీయా బోధనలను వివరించారు. కాని వారు అనగా శత్రువులు ఆ బోధనలను స్వీకరించలేదు. ఇతర అంశాలు గాకుండా రోమన్ పాలకులు హజ్రత్ ముఆజ్ బిన్ జబల్ రజి ముందు మీకు బల్ఖా మరియు అర్దాన్ జిల్లాలకు చెందిన భూభాగంలో మీ ప్రాంతాలకు కలిసి ఉన్న భూభాగాపు ప్రాంతాలను మీ రాజ్యంలో కలుపుతాము. కావున మీరు మా దేశాన్ని వదిలి మీ దేశానికి తిరిగి వెళ్ళిపోండి అని సలహా ఇచ్చారు. ముందుగా శత్రువులే సైన్యాన్ని ఏకం చేయడం ప్రారంభించారు. కాని ఓటమి భయంతో ఇలాంటి సలహాలు ఇవ్వడం ప్రారంభించారు. అందుకు హజ్రత్ ముఆజ్ రజి ఒప్పుకోలేదు. అక్కడి నుండి లేచి వెళ్ళిపోయారు. ఆ తరువాత రోమన్ పాలకులు స్వయముగా హజ్రత్ అబూ ఉబైదహ్ రజితో చర్చించాలని విన్నవించుకున్నారు. ఈ క్రమంలోనే వారు తమ ఒక ప్రత్యేక రాయబారిని హజ్రత్ అబూ ఉబైదహ్ రజిను కలవడానికి పంపించారు. ఆ రాయబారి ముసల్మానుల వద్దకు చేరుకున్న సమయానికి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి నేలపై కూర్చొని ఉన్నారు. చేతిలో బాణాలు ఉన్నాయి. వాటిని వారు పరిశీలించి చూస్తున్నారు. సైన్యాధ్యక్షుడు ఎంతో వైభవోపేతముగా ఉంటాడని ఆ రాయబారి భావించాడు. ఆ వైభవమే వారిని గుర్తుంచుటకు ఒక చిహ్నమని భావించసాగెను. కాని అతడు అక్కడి చేరుకోని చూడగా అందరు ఒకే విధముగా ఉన్నారు. చివరికి ఆందోళన చెందుతూ ఇంతకి మీ నాయకుడు ఎక్కడ ఉన్నాడు? అని ప్రశ్నించాడు. అప్పుడు అబూ ఉబైదహ్ రజి హాఁ నేనే అని సమాధానం ఇచ్చారు. అప్పుడు ఆ రాయబారి వారితో మేము మీ ప్రతి సైనికుడికి 2 అష్రఫీలను బహుమానంగా ఇచ్చెదము. మీరు ఇక్కడి నుండి వెళ్ళిపోండి అని అన్నాడు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అందుకు తిరస్కరించారు. అందుకు రాయబారి చాలా కోపగ్రస్తుడై అక్కడి నుండి లేచి వెళ్ళిపోయాడు. అతని కోపాన్ని చూసి అబూ ఉబైదహ్ రజి సైన్యాన్ని సిద్ధముగా ఉండమని ఆదేశించారు. అనగా యుద్ధానికి సిద్దము కమ్మని ఆదేశించారు. ఆపై పరిస్థితులన్నింటిని హజ్రత్ ఉమర్ రజికు వివరముగా తెలియజేస్తూ ఒక లేఖ వ్రాసారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి మంచిది ముందుకు వెళ్ళండి అని అనుమతినిచ్చారు. ఎందుకనగా రోమన్ సైన్యం ఏకమవుతుంది. కావున ముందుకు వెళ్ళండి, అల్లాహ్ తాలా మీకు సహాయంను అందించును అని ముసల్మానులకు ధైర్యాన్ని నిచ్చారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆ రోజే యుద్ధానికి సిద్ధం కమ్మని ఆదేశాలు జారి చేశారు. కాని రోమన్ సైనికులు యుద్ధం కోసం ముందుకు రాలేదు. కావున మరుసటి రోజు ఖాలిద్ బిన్ వలీద్ రజి కేవలం అశ్వదళంతో యుద్ధ మైదానానికి వెళ్ళారు. అక్కడ రోమన్ సైన్యం యుద్ధానికి సిద్ధముగా ఉన్నది. కావున యుద్ధం ప్రారంభమైనది. ముసల్మానుల నిలకడ స్థితిని చూసిన రోమన్ సైన్యాధ్యక్షుడు ఇక పోరాడడం వృధాగానే భావించాడు. అందుకే తిరిగి వెళ్ళాలని నిశ్చయించుకున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి సైనికులతో రోమన్ సైనికులు తమ బల ప్రయోగాన్ని ప్రదర్శించారు. ఇక మనమే ప్రదర్శించవలసింది అని పిలుపు నిచ్చారు. ఆ వెంటనే ముసల్మానులు ఒక్కసారిగా బలంగా దాడి చేశారు. ఆపై రోమన్ సైన్యాన్ని పారిపోయేటట్లు చేశారు. క్రైస్తవులు సహాయక సైన్యం అందుతుందనే ఆశతో యుద్ధాన్ని వాయిదా వేస్తూ వచ్చారు. హజ్రత్ ఖాలిద్ రజి వారి ఎత్తుగడను అర్థం చేసుకున్నారు. కావున వారు హజ్రత్ అబూ ఉబైదహ్‌తో ఇలా అన్నారు. రోమన్ సైన్యం మన పట్ల భయాన్ని కల్గియున్నది కావున వారిపై దాడి చేయుటకు ఇదే మంచి అవకాశం అని విన్నవించుకున్నారు. అందుకు మరుసటి రోజు యుద్ధం జరుగునని, సైనికులు సిద్ధముగా ఉండాలని ప్రకటన చేశారు. తెల్లవారు జామున హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యాన్ని క్రమబద్దీకరించారు. రోమన్ సైనికులు సుమారుగా 50 వేల మంది ఉన్నారు. హజ్రత్ ఉమర్ రజి జీవిత మరియు చారిత్రక ఘట్టాలను పొందుపర్చు హైకల్ మరియు సేలాబిలు రోమన్ సైనికులు 80 వేల నుండి ఒక లక్ష వరకు ఉంటారని వ్రాసుకొచ్చారు. మొత్తానికి ఒక గంట పాటు భీకర యుద్ధం జరిగింది. ఆ తరువాత రోమన్ సైన్యం వెనుకడు వేయసాగింది. ఫలితముగా వారు నిస్సహాలో పారిపోయారు. కాని తరువాత కాలంలో హజ్రత్ ఉమర్ రజి వారి నుండి స్వాధీన పర్చుకున్న భూములు ఆయా యజమానుల యాజమాన్య హక్కులోనే ఉంటాయని తెలిపారు. ఎవరి భూమి కూడ ఎవరి నుండి తీసుకోబడదు. ప్రజల ప్రాణాలు, ధనము, భూములు, వారి గృహాలు, వారి ప్రార్థన స్థావరాలు అన్ని సురక్షితముగా ఉంటాయని తెలిపారు. కేవలం మస్జిద్‌ల కోసమే భూములను సేకరించబడును అని ఆదేశించారు.

(అల్ ఫారూఖ్, అల్లామా షిబ్లీ నుఅమానీ, పుట 114-118, దారుల్ ఇషాఅత్ కరాచి, 1991)(సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి, షఖ్‌షియ్యత్ అవుర్ కారునామే, ముహమ్మద్ సేలాబి, పుట 730, మక్తబల్ ఫుర్ఖాన్ ఖాన్ ఘడ్ ) ( సయ్యదినా ఉమర్ ఫారూఖ్ ఆజమ్, అజ్ ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 213 ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్ )

అనగా కేవలం మస్జిద్‌ల కోసం ఇతరుల నుండి భూమిని సేకరించబడుతుంది. మిగిలిన భూములకు వారి యజమానులే యజమానులుగా కొనసాగుతారు.

బైసాన్ విజయంను గూర్చిన ప్రస్తావన. షురాహబీల్, ఫిహల్ నగరాలను జయించిన తరువాత తన సైన్యాన్ని మరియు అమర్‌ను తీసుకొని బైసాన్ నగరం వైపు ముందుకు వెళ్ళారు. ఆ నగరాన్ని ముట్టడి చేశారు. ఆ సమయంలో అబూ అల్ అవర్ మరియు వారి కొంత మంది సైనిక బృందం తబరియ్యా నగరాన్ని చుట్టు ముట్టింది. బైసాన్ తబరియ్యాకు దక్షణ భాగంలో 18 మైళ్ళ దూరంలో ఉన్నటు వంటి ప్రాంతం. అర్దన్ చుట్టు ప్రక్కల ప్రాంతాలకు దిమిష్కస్ మరియు ఆ తరువాత జరిగిన యుద్ధాలలో రోమన్ సైన్యం ఓడిపోయిన సమాచారం వ్యాపించి పోయింది. పైగా వారికి షురాహబీల్ మరియు అమర్ బిన్ ఆస్, హరిస్ బిన్ హష్షామ్ మరియు సుహైల్ బిన్ అమర్ వంటి నాయకులతో బైసాన్ వైపు వెళ్ళుచున్నట్లు కూడ రోమన్ ప్రజలకు తెలిసింది. అందుకే అన్ని చోట్ల ప్రజలు కోటలలో ఏకమైయ్యారు. షురాహబీల్ బైసాన్ చేరుకొని వారి కోటలను ముట్టడించారు. కొన్ని రోజుల వరకు వారు కోటలోనే ఉన్నారు. కాని తరువాత కొంత మంది ముసల్మానులతో యుద్ధం చేయుటకు ముందుకు వచ్చారు. ముసల్మానులు వారితో యుద్ధం చేసి వారిని హంతమొందించారు. ఫలితముగా మిగిలిన వారు ఒప్పందమును కుదుర్చుకొనుటకు ముందుకు వచ్చారు. అందుకు దిమిష్కస్ యొక్క నిబంధనల మేరకు వీరితో కూడ ఒప్పందం చేసుకోవడం జరిగింది. దిమిష్కస్‌ను జయించినప్పుడు ఏ నిబంధనలనైతే ఏర్పాటు చేశారో వాటి ఆధారముగానే ఇక్కడ కూడ ఒప్పందం చేసుకున్నారు. (తారీఖే తబ్రీ (అనువాదం) సంపుటి 2, భాగం 2, పుట 216, నఫీస్ అకాడమీ కరాచి,)( అల్ ఫారూఖ్ షిబ్లీ నుఅమానీ పుట 114, దారుల్ ఇషాఅత్ కరాచి 1991).

మరల తబరియా విజయం: తబరియ్యా వాసులకు బైసాన్ వారి ఓటమి మరియు వారి చేసుకున్న ఒప్పందంను గూర్చి తెలియగానే వారు అబూ అల్ అవర్‌తో తమను షురాహబీల్ సన్నిధికి తీసుక వెళ్ళాలి అనే నిబంధనలతోనే ఒప్పందము కుదుర్చుకున్నారు. అబూ అల్ అవర్ వారి విన్నపాన్ని స్వీకరించి వారి వద్దకు తీసుకవెళ్ళగా, తబరియ్యా వాసులు బైసాన్ మరియు దిమిష్కస్ వారి ఒప్పందముల మేరకే ఒప్పందంను కుదుర్చుకున్నారు. ఈ క్రమంలో మరొక ఒప్పందం కూడ అనగా నగరంలో మరియు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గృహాలలో సగం గృహాలను ముసల్మానుల కొరకు విడిచి పెట్టవలెను. మిగిలిన సగం గృహాలలో రోమన్‌లు ఉండవచ్చునని చేసుకున్నారు. ప్రతి వ్యక్తి సంవత్సరానికి ఒక దీనార్‌ను మరియు పండిన పంటలలో తగిన భాగంను చెల్లించాలని కూడ ఒప్పందం చేసుకున్నారు. ఆ తరువాత ముసల్మానుల సైనికులు వారి నాయకులు ప్రజలలో జీవించసాగారు. ఇలా అర్దన్ ఒప్పందం సంపూర్ణ స్థాయికి చేరుకున్నది. ఇతర సహాయక సైన్యం కూడ అర్దన్ చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ప్రాంతాలలో నివాసం ఉండసాగింది. ఆ తరువాత విజయ దుదుంభి సమాచారమును హజ్రత్ ఉమర్ రజికు అందించారు. (తారీఖే తబ్రీ (అనువాదం) సంపుటి 2, భాగం 2, పుట 216-217, నఫీస్ అకాడమి కరాచి).

మరల హిమస్ విజయం: ఇది హిజ్రి 14వ సంవత్సరంలో జరిగింది. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హిమస్ వైపు ముందుకు వెళ్ళారు. ఇది సిరియా దేశపు ప్రముఖ నగరం. యుద్ధపరంగా మరియు పాలన పరంగా దీనికో ప్రత్యేకత ఉన్నది. సిరియా దేశంలో ఈ హిమస్ నగరం హలబ్ మరియు దిమిష్కస్‌ల మధ్యలో ఉంటుంది. హిమస్‌లో ఒక పెద్ద విగ్రహం ఉన్నది. దానిని సందర్శించు కోవడం కోసం సుదూర ప్రాంతాలకు చెందిన ప్రజలు అక్కడికి వచ్చేవారు. ఆ విగ్రహానికి పూజారిగా ఉండేవారు చాలా గర్వముగా భావించబడేవారు. మొత్తానికి హిమస్ సమీపంలో రోమన్‌లు స్వయముగా ముందుకు వచ్చి యుద్ధం చేయాలని చూశారు. ఈ క్రమంలోనే వారు ముందుకు వచ్చారు. ఒక పెద్ద సైన్యాన్ని తీసుకొని రోమన్ సైన్యాధ్యక్షుడు హిమస్ నగరం నుండి బయటికి వచ్చి జోసియా ప్రాంతంలో ముసల్మానులను ఎదురించుటకు ప్రయత్నించాడు. కాని వారు ఓటమి పాలైనారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి మరియు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హిమస్ చేరుకొని నగరాన్ని ముట్టడి చేశారు. చలి తీవ్రముగా ఉన్నది. కావున ముసల్మానులు ఈ చలిలో చాలా రోజులు ఉండి పోరాటం చేయలేరని రోమన్‌లు భావించారు. పైగా వీరికి కూడ హర్కిల్ నుండి సహాయక సైన్యం అందుతుందనే నమ్మకం ఉండేది. మొత్తానికి హర్కిల్ తన రాజ్యం నుండి కొంత సైన్యాన్ని కూడ పంపించాడు. ఈరాక్ యుద్ధంలో పాల్గొన్న హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి కొంత ఇస్లామీయ సైన్యాన్ని ఆ సైన్యం వైపు పంపించగా వారు ఆ సైన్యాన్ని అక్కడే అడ్డుకున్నారు. (అల్ ఫారూఖ్, మౌలానా షిబ్లీ నుఅమానీ, పుట 118-119, దారుల్ ఇషాఅత్ కరాచి 1991)(ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 347)

చరిత్ర కారులు ఈ విధముగా వ్రాసారు: రోమన్ సైనికుల కాళ్ళకు తోలుతో కుట్టిన బూట్లు ఉండేవి. అయినా కూడ వారి పాదాలు గాయాలు అయ్యేవి. అందుకు భిన్నముగా చూసినచో అనుచరులకు మరియు ముసల్మాను సైన్యానికి కేవలం సాధారణ చెప్పులు తప్ప మరేవి ఉండేవికావు. (సయ్యదినా ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి షఖ్‌సియ్యత్

అవుర్ కార్నామే, ముహమ్మద్ సేలాబి, పుట 734, మక్తబ అల్ ఫుర్ఖాన్ ఖాన్ ఘడ్)

హర్కిల్ హిమస్ కోసం సైన్యాన్ని పంపిస్తాను అని వాగ్దానం చేసి, వారిని యుద్ధం కోసం రెచ్చగొట్టి స్వయముగా అతడు మాత్రం రూహా ప్రాంతానికి పారిపోయాడు. వాగ్దానం చేసి అతడే స్వయముగా పారిపోయారు. హిమస్ ప్రజలు కోట గుమ్మాలను మూసుకొని కూర్చున్నారు. చాలా చలిగా ఉన్న రోజే వారు ముసల్మానులతో యుద్ధం చేయడానికి బయటికి వచ్చేవారు. మరోవైపు రోమన్‌లు హర్కిల్ సహాయక సైన్యం కోసం ఎదురుస్తూనే ఉన్నారు. పైగా ముసల్మానులు చలికి తట్టుకోలేక ఎప్పుడు పారిపోతారో అని ఎదురుచూస్తున్నారు. కాని ముసల్మానులు నిలకడగా ఉన్నారు. హర్కిల్ సహాయం కూడ వారికి అనగా హిమస్ ప్రజలకు అందలేదు. చలి కాలం కూడ గడిచిపోయింది. ఇక ముసల్మానులను ఎదురించలేమని హిమస్ ప్రజలు కూడ భావించారు. కావున వారు ఒప్పందానికి ముందుకు వచ్చారు. ముసల్మానులు వారి ఒప్పందాన్ని అంగీకరించారు. నగరంలోని గృహాలన్నింటిని నగరవాసులకే అప్పగించారు. దిమిష్కస్ లో చేసుకున్న ఒప్పందం మేరకు ఖరాజ్ మరియు జిజియాపై ఒప్పందనంను కుదుర్చుకున్నారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి హజ్రత్ ఉమర్ రజికు అక్కడి పరిస్థితులను గూర్చి వివరముగా తెలియపర్చుతూ లేఖ వ్రాసారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి కొంత కాలం పాటు మీరు అక్కడే ఉండండి, సిరియాలో ఉన్నటువంటి బలమైన అరబ్ వర్గాల వారిని ఇస్లాం జెండా క్రిందికి తీసుకరమ్మని, ఇన్షా అల్లాహ్ నేను కూడ ఇక్కడి నుండి సైనిక సహాయాన్ని అందిస్తాను అని సమాధానం పంపించారు. (సయ్యదినా ఉమర్ ఫారూఖ్ ఆజమ్ రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం, పుట 331-332, ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్)

మరల మర్జుర్రూమా విజయం. ఆ సంవత్సరమే మర్జుర్రూమా యుద్ధం జరిగింది. ఈ మర్జుర్రూమా నగరం దిమిష్కస్‌కు సమీపంలో ఉన్నటు వంటి ఒక నగరం. జరిగిన సంఘటన ఏమిటనగా, అబూ ఉబైదహ్ రజి ఫిహల్ నుండి హిమస్ వైపు వెళ్ళడానికి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజితో బయలుదేరారు. అందరు జుల్ కలాఅ ప్రాంతంలో గుడారాలు వేసుకున్నారు. వారి కదలికలను గూర్చి సమాచారం హర్కిల్‌కు తెలిసింది. కావున వారు కొంత సైన్యాన్ని జరా బిత్రీక్ ప్రాంతానికి పంపించాడు. అతడు మరుజ్ దిమిష్కస్ మరియు దాని పశ్చిమ ప్రాంతాలలో బస చేశాడు. అబూ ఉబైదహ్ మర్జుర్రూమా నగర ప్రజలతో యుద్ధం ప్రారంభించారు. ఆ రోజులలో ముసల్మానుల పరిస్థితి ఎలా ఉండేదనగా, ఒకవైపు తీవ్రమైన చలి. మరోవైపు ముసల్మానుల శరీరం గాయాలతో నిండిపోయింది. వీరు మర్జుర్రూమాకు చేరుకోగానే శంసరోమ్ కూడ అక్కడికి చేరుకున్నాడు. ఆపై తూజరా సైన్యం ప్రక్కన తన గుడారంను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ శంస రోమన్ నిజానికి తూజరాకు సహకరిస్తూ మరియు హిమస్ నగర వాసులను కాపాడడం కోసం వచ్చాడు. అందుకని అతడు ఒక వైపు తన సైన్యంతో సిద్ధముగా ఉన్నాడు. కాని రాత్రి కాగానే వారి మరొక సైనాధిపతి తూజరా అక్కడి నుండి వెళ్ళిపోయాడు. అతడు అక్కడి నుండి వెళ్ళిపోవడం వలన ఆ ప్రాంతం ఖాళిగా ఉండిపోయింది. ఈ క్రమంలోనే తూజరాను ఎదురించుటకు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి సైన్యాన్ని తీసుకొని ముందుకు కదిలారు. శంసిని ఎదురించుటకు అబూ ఉబైదహ్ రజి ముందుకు వచ్చారు. తూజరా ఆ ప్రాంతాన్ని వదిలి దిమిష్కస్ వైపు వెళ్ళాడనే సమాచారం హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు తెలియగానే హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి మరియు హజ్రత్ అబూ ఉబైదహ్ రజిలు ఇరువురు ఏకాభిప్రాయంతో తూజరాను ఎట్టి పరిస్థితులలో నైన వెంబడించాలనే ఒక నిర్ణయానికి వచ్చారు. కావున ఖాలిద్ బిన్ వలీద్ రజి తూజరాను వెంబడించుటకు బయలు దేరినారు. మరోవైపు యజిద్ బిన్ అబుసూఫ్యాన్‌కు తూజరా సైన్యంను గూర్చిన సమాచారం అందినది. కావున వారు కూడ తూజరాను ఎదురించుటకు ముందుకు వచ్చారు. అలా ఇరువురు భీకరముగా యుద్ధం చేయసాగారు. ఇరు పక్షాల మధ్య యుద్ధం జరుగుతన్న సమయంలోనే వెనుక నుండి హజ్రత్ ఖాలిద్‌బిన్ వలీద్ రజి తన సైన్యంతో ఆ యుద్ధ మైదానానికి చేరుకున్నారు. మొత్తానికి వారు తూజరా వెనుక భాగం నుండి యుద్ధం ప్రారంభించారు. ఫలితముగా శవాలు గుట్టలు గుట్టలుగా పడిపోయాయి. శత్రువులు ముందు నుండి వెనుక నుండి హత్య చేయబడుచున్నారు. ముసల్మానులు వారిని మృత్యుఒడిలోకి దింపారు. పారిపోయినా సైనికులే ప్రాణాలతో బయటపడ్డారు. ఆ యుద్ధంలో ముసల్మానులకు లభించిన యుద్ధ సంపదలో సవారి చేయు జంతువులు, దుస్తువులు, ఆయుధాలు ఉన్నాయి. ఆ సంపదను హజ్రత్ యజీద్ బిన్ అబూసుఫ్యాన్ రజి మరియు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిలు సైనికులలో పంచిపెట్టారు. ఆ తరువాత యజీద్ దమిష్కస్ వైపు బయలు దేరగా, హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హజ్రత్ అబూ ఉబైదహ్ రజివైపు బయలు దేరినారు. ఇస్లాం చరిత్రలో తలవంపులు ఆపాదించుకున్నా యజీద్ ముఆవియా కుమారుడు. అంతేగాని అబూ సుఫ్యాన్ కుమారుడైనా ఈ యజీద్ మాత్రం కాదు. రోమన్ సేనాధిపతి అయినా తూజరాను హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ హతమార్చినారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తూజరాను వెంబడించుటకు వెళ్ళినప్పుడు, హజ్రత్ అబూ ఉబైదహ్ రజి శంసిని ఎదురించుటకు వెళ్ళారు. ఇరు పక్షాల సైనికులు మర్జుర్రూమా ప్రాంతంలో ఎదురు పడ్డాయి. భీకర యుద్ధం జరిగింది. ఇస్లామీయ సైన్యం అనేక మందిని హతమార్చినది. అలా అబూ ఉబైదహ్ రజి శంసిని హతమార్చినారు. మర్జుర్రూమా యుద్ధ మైదానం శత్రువుల శవాలతో నిండిపోయింది. ఆ శవాల వలన ఆ మైదానం దుర్గందముగా మారిపోయింది. పారిపోయినా రోమన్‌లే ప్రాణాలతో బ్రతికిపోయారు. మిగిలిన వారందరు మరణాన్ని చవి చూశారు. పారిపోయేవారిని హిమస్ వరకు ముసల్మానులు వెంబడించారు. (అల్ కామిల్ ఫిత్తారీఖ్, సంపుటి 2, పుట 321, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్) (తారీఖే తబ్రీ (అనువాదం) సంపుటి 2, భాగం 2, పుట 359-360, నఫీస్ అకాడమీ కరాచి).

ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తమ సైన్యాన్ని తీసుకొని హమాత్ వైపు బయలు దేరినారు. హమాత్ కూడ సిరియా దేశపు ప్రముఖ నగరాలలో ఒకటి. ఈ నగరం దిమిష్కస్ నుండి 5 రోజుల ప్రయాణ దూరంలో ఉంటుంది. హమాత్ ప్రజలు వారి ముందు విధేయతను ప్రదర్శించారు. షైజర్ వారికి కూడ ఈ విషయం తెలియగా వారు కూడ హమాత్ ప్రజల వలే ఒప్పందంను కుదుర్చుకున్నారు. షైజర్ కూడ హమాత్ నుండి సగం రోజు ప్రయాణం చేయగా వచ్చునట్టి ఒక నగరం. ఆ తరువాత హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సలమ్‌యా ప్రాంతాన్ని జయించారు. ఈ సలమ్‌యా నగరం కూడ హమాత్ నుండి రెండు రోజుల ప్రయాణ దూరంలో ఉన్నది. (సయ్యదినా ఉమర్ ఫారూఖే ఆజమ్ రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 333, ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్) (ముఅజముల్ బాల్దాన్ సంపుటి 2, పుట 345) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట 272)

ఆ తరువాత లాజికియ్యా నగరం జయించబడింది. ఈ విజయం కూడ హిజ్రి 14వ సంవత్సరంలోనే లభించినది. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఇస్లామీయ సైన్యాన్ని తీసుకొని సిరియా దేశపు సముద్రపు అంచున ఉన్నటు వంటి మరియు హమస్ నగరానికి సమీంలో ఉన్నటు వంటి ఒక నగరమైన లాజికియా వైపు బయలు దేరగా, లాజికియా వారు ఇస్లామీయ సైన్యం తమ వైపు రావడాన్ని గమనించి కోట ద్వారాలను మూసి వేసి కోటలో కూర్చున్నారు. నగర ద్వారాలను కూడ మూసి వేసి కోట లోపలి నుండే యుద్ధం చేయడానికి సిద్ధమైనారు. ఒకవేళ ముసల్మానులు వారిని ముట్టడి చేసినచో ముసల్మానులను ఎదురించే శక్తి తమకు ఉన్నదనే నమ్మకం వారిలో గలదు. అంతలోనే వారికి హర్కిల్ సముద్ర మార్గమున సైనిక సహాయమును అందించును అని కూడ భావించ సాగారు. ముసల్మానులు నగరాన్ని ముట్టడి చేశారు. రక్షణ పరంగా ఈ నగరం చాలా పటిష్టమైన భద్రతను కల్గియున్నది. సైనిక పటాలములు అధికముగా ఉండడం వలన కూడ ప్రాముఖ్యతను సంతరించుకున్నది. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆ నగరాన్ని జయించడానికి ఒక నూతన విధానాన్ని అవలంభించారు. ఎందుకనగా వారు రజియుద్ధ విద్యలలో ఆరితేరిఉన్నారు. ఈ నగరాన్ని జయించడం చాలా కష్టమని వారు గ్రహించారు. ఒకవేళ వారి ముందు ముసల్మానులు గుడారాలు వేసుకొని కూర్చున్నచో వారిని ఓడించడానికి చాలా కాలం పడుతుంది. ఇలా చాలా కాలం వరకు వారికి అవకాశం కల్పించడం వలన శత్రువులకు బయటి నుండి సహాయం అందే అవకాశాలు కూడ అధికముగానే ఉన్నాయి. ఫలితముగా అపజయంతోనే వెనుదిరుగ వలసి వస్తుంది. ఒకవేళ ఈ నగరాన్నే ఎక్కువ కాలం ముట్టడి చేసి కూర్చున్నచో అన్‌తాకియాకు వెళ్ళడం కూడ కుదరకపోవచ్చును. కావున వారు రాత్రివేళలలో ఆశ్వధళం దాచుకునేంత గోతులను త్రవ్వించసాగారు. వారిని ఆ గోతులలో దాచి పెట్టి వారిపై గడ్డి వేసి ఉదయం వేళ శత్రువులు చూస్తుండగా ఇస్లామీయ సైన్యం హమస్ వైపు వెళ్ళుచున్నట్లు ప్రదర్శించాలని ఆలోచించారు. నగరవాసులు ముట్టడి ముగిసి పోయిందని ఆనందిస్తారు. ఎంతో మనశ్శాంతిగా నగర ద్వారాలు తెరుస్తారు. అప్పుడు నిర్ణయిత ప్రణాళిక ప్రకారం నడుచుకున్నారు. అబూ ఉబైదహ్ రజి రాత్రివేళ వేగంగా తిరిగి వచ్చేవారు. ఆ గోతులలో దాక్కునేవారు. ఉదయం వేళ శత్రువులు నగర ద్వారాలు తెరిచినప్పుడు ముసల్మానులు వారిపై దాడులు చేశారు. అలా కొంత మంది ముసల్మానులు నగర ప్రధాన ద్వారంను ఆధీన పర్చుకున్నారు. కోట బయట ఉన్న శత్రు సైన్యం పారిపోవడాన్నే శ్రేయస్సుగా భావించింది. నగరంలో ఉన్న వారికి భయం పట్టుకున్నది. కావున నగరంలో ఉన్న ప్రతి ఒక్కరు బయటపడుటకు ప్రయత్నించ సాగారు. వారి కొరకు విధేయతను స్వీకరించడం తప్ప మరే మార్గం లేకుండెను. కావున వారందరు ఒప్పందంను కుదుర్చుకున్నారు. పారిపోయిన వారు అభయాన్ని పొందారు. ముసల్మానులు నగరంలోకి ప్రవేశించి నగరాన్ని జయించారు. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి జిజియాపై ఒప్పందంను కుదుర్చుకున్నారు. వారి ప్రార్థన మందిరాలు వారికే అప్పగించారు. ఆ తరువాత కాలంలో ముసల్మానులు వారి ప్రార్థన మందిరానికి సమీపంలోనే ఒక మస్జిద్‌ను నిర్మించారు. (హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజమ్ రచయిత ముహమ్మద్ హుస్సైన్ హైకల్, అనువాదం పుట 333-334, ఇస్లామీయ కుతుబ్ ఖానా లాహోర్)( అల్ ఫారూఖ్ అల్లామా షిబ్లీ నుఅమాని, పుట 118-119, దారుల్ ఇషాఅత్ కరాచి 1991)

ఈ విజయ వార్త విన్న తరువాత ఈ సంవత్సరం ఒక ముందుకు వెళ్ళకండి అని హజ్రత్ ఉమర్ రజి ఆదేశించారు. (అల్ ఫారూఖ్ షిబ్లీ, పుట 119, దారుల్ ఇషాఅత్ కరాచి 1991).

మరల ఖిన్నస్రీన్ విజయం. ఈ విజయం హిజ్రి 15వ సంవత్సరంలో లభించినది. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజిను ఖిన్నస్రీన్ వైపు పంపించారు. ఇది హలబ్ రాష్ట్రానికి చెందిన అతి సుందరమైన నగరం. హలబ్ మార్గ మధ్యలో పర్వతాల మధ్యలో ఈ ఖిన్నస్రీన్ నగరపు కోటలు ఉన్నాయి. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి హలబ్ సమీపంలో ఉన్నటు వంటి హాజిర్ అనే ప్రాంతానికి చేరుకున్నారు. ఈ హాజిర్ నగరం కూడ హలబ్ నగరానికి సమీపంలోనే ఉన్నది. అక్కడ రోమన్ సైనికులు మినాస్ నాయకత్వంలో ఖాలిద్ రజితో యుద్ధం చేశారు. రోమన్‌లలో హర్కిల్ తరువాత అందరి కంటే గొప్ప సేనాధిపతిగా మినాస్‌యే కొనసాగేవాడు. మొత్తానికి అక్కడి ప్రజలు మరియు క్రైస్తవ మతాన్ని స్వీకరించిన అరబ్‌లు ముసల్మానులను ఎదురించారు. యుద్ధ సమయంలో అరబ్‌లు తమ నగరాలను కాపాడుకోవడం కోసం నగరాల బయటికి వచ్చి గుడారాలు వేసుకోవడం వారి

సాంప్రదాయం. కావున ఈ అరబ్ క్రైస్తవులు కూడ తమ సాంప్రదాయం ప్రకారం నగరం బయట గుడారాలు వేసుకున్నారు. భీకర యుద్ధం తరువాత హజ్రత్ ఖాలిద్ రజి రోమన్ సైన్యంలో అనేక మంది సైనికులను హతమార్చినారు. ఆపై వారి సేనాధిపతి అయినా మినాస్‌ను కూడ హతమార్చినారు. అప్పుడు అక్కడి ప్రజలు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజికు "మేము అరబ్ ప్రజలమే, మేము యుద్ధం చేయడానికి సుముఖముగా లేకుంటుమి. కాని మాతో బలవంతముగా యుద్ధం చేయించారు. కావున మమ్ములను క్షమించండి " అని సందేశాన్ని పంపించారు. అందుకు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి వారిని క్షమించి వేశారు. వారితో యుద్ధం చేయడం నిలిపి వేశారు.

కొంత మంది రోమన్‌లు ఖిన్నస్రీన్ నగరంలోకి పారిపోయి కోటలో తల దాచుకున్నారు. హజ్రత్ ఖాలిద్ రజి వారిని వెంబడించారు. కాని వారు ఖిన్నస్రీన్ చేరుకునేలోగా వారు కోట ద్వారములు మూసి వేసుకున్నారు. అప్పుడు హజ్రత్ ఖాలిద్ రజి వారికి ఒకవేళ మీరు మేఘాలలో దాక్కున్న కూడ అల్లాహ్ తాలా మమ్ములను అక్కడి వరకు చేర్చుతాడు లేదా మిమ్ములను మా వైపు విసిరి వేస్తాడు అనివారికి సందేశాన్ని పంపించారు. అయినా కూడ వారు కొన్ని రోజుల వరకు కోటలోనే తల దాచుకున్నారు. కాని చివరికి ఖిన్నస్రీన్ వారికి ఇక బయటపడు మార్గమే కనబడడం లేదని అర్థమైపోయింది. అప్పుడు వారు హిమస్ ఒప్పందం కోసం ఏర్పర్చుకున్న నిబంధనల మేరకు ఒప్పందం చేసుకుందామని, అదే విధముగా అభయాన్ని ఇవ్వాలని సందేశాన్ని పంపారు. కాని అప్పటికే హజ్రత్ ఖాలిద్ రజి వారికి ఆదేశ దిక్కరణ క్రింద శిక్షించాలని నిర్ణయించుకున్నారు. ముందుగా వారే ఆదేశ దిక్కరణకు పాల్పడ్డారు. కావున అందుకుగాను వారిని శిక్షించాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలోనే హజ్రత్ ఖాలిద్ రజి ఆ నగరాన్ని నామరూపాలు లేకుండా చేయాలని భావించసాగారు. ఖిన్నస్రీన్ ప్రజలు ఎలా జరుగవలసి ఉంటే అలా జరుగుతుందనే ఆలోచనతో తమ సంపదను, భార్య పిల్లలను వదిలి అన్‌తాకియా వైపు పారిపోయారు. హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ జర్రాహ్ రజి ఖిన్నస్రీన్ చేరుకొని పరిశీలించగా హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజి తీసుకున్న నిర్ణయం సరైనదే అని తెలుసుకున్నారు. కావున నగరానికి చెందిన కోటలను, కోట బురుజులను కూలగొట్టారు. ఆ తరువాత వారు న్యాయబద్ధతతో పాటు కరుణామయంగా కూడ వ్యవహరించాలని ఆలోచించారు. శత్రువుల విషయంలో ముందు చేపట్టిన చర్య న్యాయబద్ధత. ఇప్పుడు ముసల్మానులు కరుణా దృక్పథంతో కూడ వ్యవహరించవలసి ఉన్నది. కావున కరుణా దృక్పథంలో భాగంగా ముసల్మానులు నగర వాసుల అభ్యర్థన మేరకు వారికి అభయాన్ని కల్పించారు. అంతేగాకుండా నగరానికి చెందిన ఇళ్ళను మరియు పెద్ద పెద్ద మేడలను కూడ ముసల్మానులు వారికి పంచిపెట్టారు. చర్చీలను, గృహాలను పంచిపెట్టారు. సగం ఇళ్ళను ముసల్మానులు తీసుకున్నారు. మిగితా సగం ఇళ్ళను నగరవాసులకు ఇచ్చారు. మరొక కథనములో ఈ విధముగా కూడ గలదు. నగరానికి చెందిన కొంత భూమిని కొనుగోలు చేసి అక్కడ మస్జిద్‌ను కూడ నిర్మించారు. మిగిలినవన్ని యదావిధిగా నగరవాసులకే అప్పగించడం జరిగింది. అన్‌తాకియా పారిపోయిన వారు కూడ జిజియా చెల్లిస్తామనే నిబంధనతో తిరిగి నగరానికి చేరుకున్నారు. విజయం సాధించిన ఇతర ప్రాంతాల ప్రజలను చూసినట్లుగానే వీరిని కూడ ఎంతో బాగుగా చూడసాగారు. సరైన సమానత్వమును ఆధారము చేసుకొని వారితో న్యాయబద్ధముగా వ్యవహరించడం జరిగింది. ఈ పాలనలో ఏ బలవంతుడు కూడ ఏ బలహీనుడిపై ఎలాంటి దౌర్జన్యం చేయని ఉత్తమ పాలనను అందించడం జరిగింది. (సయ్యిదినా ఉమర్ ఫారూఖ్ ఆజమ్, ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 333-339, ఇస్లామీయ కుతుబ్ ఖానా లాహోర్) (తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 445, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ లిబ్నాన్ 1987) (ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 238, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

మరల ఖైసారియా విజయం. ఇది కూడ హిజ్రి 15వ సంవత్సరంలోనే లభించినది. ఖైసారియా సిరియా దేశపు సముద్రపు అంచున ఉన్నటు వంటి ఒక నగరం. తబరియా నుండి 3 రోజుల ప్రయాణ దూరంలో ఉన్నది. ఈ యుద్ధం జరిగిన సంవత్సరంను గూర్చి మనకు భిన్న కథనాలు లభిస్తాయి. ఒక కథనములో హిజ్రి 15వ సంవత్సరం అని గలదు. మరొక కథనములో హిజ్రి 16వ సంవత్సరం అని గలదు. మూడవ కథనములో హిజ్రి 19వ సంవత్సరం అని గలదు. నాలుగవ కథనము ప్రకారం హిజ్రి 20వ సంవత్సరం అని గలదు. (తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 511, హిజ్రి 19వ సం॥ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987)( ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 478, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్).

మొత్తానికి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఉత్తర రోమన్ ప్రాంతంలోకి విజయ దుదుంభితో ప్రవేశిస్తున్న సమయంలో హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి, హజ్రత్ షర్‌హబీల్ బిన్ హస్నా రజిలు ఫలస్తీన్‌లో ఉన్నటు వంటి రోమన్ సైన్యంతో యుద్ధం చేయుచున్నారు. వారిని ఓడించుటకు ప్రయత్నిస్తున్నారు. కాని అది అంత సులువైన పనికాదు. ఈ రోమన్ సైన్యాలు సంఖ్యా పరముగా అధికముగా ఉండడం మరియు వారి వద్ద అధునాతనమైన ఆయుధాలు ఉండడం వలన చాలా బలమైన సైన్యంగా భావించ బడుచున్నారు. పైగా వారి సైన్యానికి నాయకత్వం రోమన్ రాజ్యంలోనే అతి గొప్ప సేనాధిపతి అయినా అత్రాబూన్ వహిస్తున్నాడు. అతని దూరదృష్టి, యుద్ధ ఎత్తుగడలు ఆ సామ్రాజ్యంలోనే మరెవరికి అర్థకాకుండా ఉంటాయి. ఈ క్రమంలోనే అతడు సైన్యాన్ని వివిధ ప్రాంతాలలో విస్తరింప జేశాడు. తద్వారా సైన్యాధికారాలన్ని అతని ఆధీనంలోనే ఉండాలని, ఒకవేళ తన నాయకత్వం వహిస్తున్న సైన్యంపై అరబ్‌లు విజయం సాధించినను ఇతర ప్రాంతాలలో ఉన్న సైన్యం అట్టి విజయానికి ప్రభావితం కాకుండా ఉంటుందని భావించాడు. కావున అతడు రమ్లా మరియు ఈలియా ప్రాంతాలలో పెద్ద ఎత్తున సైన్యాన్ని సమకూర్చుకొని పెట్టుకున్నాడు. ఆ సైన్యానికి సహాయం అందించుటకు ఘజా, సబ్‌స్తియా, నాబులుస్, లుద్దా మరియు యాఫాలో సైన్యాన్ని సిద్ధముగా ఉంచాడు. ఆ తరువాత అరబ్‌ల కోసం ఎదురు చూడసాగాడు. అరబ్‌లపై విజయాన్ని సాధిస్తానని, అరబ్‌ల శక్తి సామర్థ్యములను నాశనం చేయు స్థోమత బలం తనకు ఉన్నాయని బలమైన నమ్మకంతో ఉన్నాడు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి అక్కడి పరిస్థితులను అర్థం చేసుకున్నారు. ఆపై ఇలా ఆలోచించారు. ఒకవేళ తాను తన సైన్యాన్ని అత్రాబూన్‌ను ఎదురించుటకు సిద్ధం చేసినచో రోమన్ సైన్యాలు ఒకరితో మరొకరు కలిసి పోతాయి. ఫలితముగా ఇస్లామీయ సైన్యం రోమన్ సైన్యంపై విజయం సాధించలేక పోవచ్చును. బహుశా రోమన్ సైన్యమే ముస్లిం సైన్యంపై విజయం సాధించవచ్చును. కావున వారు రజి వెంటనే హజ్రత్ ఉమర్ రజికు ఒక లేఖ వ్రాసారు. అందుకు వారు రజి యజీద్ బిన్ అబూ సుఫ్యాన్‌కు మీ సోదరుడైన ముఆవియాను ఖైసరియాను జయించుటకు పంపించమని ఆదేశించారు. తద్వారా వారు సముద్ర మార్గమున అత్రాబ్‌కు ఎలాంటి సైనిక సహాయం అందకుండా అడ్డుకుంటారని కూడ తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి అమీరే ముఆవియాకు కూడ ఒక లేఖ వ్రాసారు. నేను నిన్ను ఖైసారియాకు అమీర్‌గా నియమిస్తున్నాను. అక్కడి వెళ్ళుము. అక్కడి సైన్యంతో యుద్ధం చేయుటకు అల్లాహ్‌ను సహాయ సహకారముల అందించమని వేడుకొనుము. అదే విధముగా లా హౌలా వలా ఖువ్వత ఇల్లా బిల్లాహిల్ అలియుల్ వల్ అజీమ్ మరియు అల్లాహు రబ్బునా వ సిఖతునా వ రజాఉనా వ మౌలానా నిఅమల్ మౌలా వ నిఅమల్ నసీర్‌లను అధికముగా పఠించుము అని తెలిపారు. అనగా పాపముల నుండి కాపాడుశక్తి, సత్కార్యములను ఆచరించు శక్తి కేవలం అల్లాహ్‌కే యున్నది. అతడే అందరి కన్న గొప్పవాడు. అతడే చాలా వైభవోపేతుడు. అల్లాహ్‌యే మా సంరక్షకుడు, అతడే మా నమ్మకం, అతనిపై మాకు ఆకాంక్ష ఉన్నది, అతడే మాకు మిత్రుడు, ఎంతో మంచి మిత్రుడు. ఎంత గొప్ప సహాయకుడు.

అల్ ఫారూఖ్‌లో ఈ విధముగా లిఖించబడి యున్నది. ఖైసారియాపై మొదటి సారిగా హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి హిజ్రి 15వ సంవత్సరంలో దండయాత్ర చేశారు. కాని చాలా కాలం వరకు ఆ నగరాన్ని ముట్టడి చేసి ఉంచారు. అలా విజయం చేకూరలేదు. అబూ ఉబైదహ్ రజి మృతి చెందిన తరువాత హజ్రత్ ఉమర్ రజి హజ్రత్ యజీద్ బిన్ అబూ సుఫ్యాన్‌ను వారి స్థానంలో అమీర్‌గా నియమిస్తూ, ఆపై ఖైసారియా యుద్ధానికి నాయకత్వం వహించమని ఆదేశించారు. వారు 17వేల మంది సైనికులతో కలసి బయలుదేరారు. ఆపై నగరాన్ని ముట్టడి చేశారు. యజీద్ బయలుదేరి ఆ నగరాన్ని ముట్టడి చేశారు. కాని వారు హిజ్రి 18వ సంవత్సరంలో అనారోగ్యమునకు గురి కావడం వలన తన స్థానంలో తన సోదరుడైన అమీరే ముఆవియాను ఉపసేనాధిపతిగా నియమించి వారు దిమిష్కస్‌కు తిరిగి వెళ్ళిపోయారు. అక్కడే వారు మృతి చెందారు.

ఈ ఖైసారియా నగరం సిరియా దేశ సముద్రపు అంచున గలదు. ఫలస్తీన్ జిల్లాలలో ఈ నగరం లెక్కించబడుతుంది. నేడు ఈ నగరం పాడుబడిపోయింది. కాని ఆ కాలంలో చాలా గొప్ప నగరం. బలాజరి పేర్కొన్న విషయంను చూసినచో ఆనాడు ఆ నగరంలో 300ల వీధులు ఉండేవి. ఈ నగరాన్ని కాపాడడానికి చాలా పెద్ద సైన్యాన్ని నియమించారు. ఈ నగరంలో క్లిష్టమైన మరియు పటిష్టమైన రాజ్య సరిహద్దుతో కూడిన కోటగోడలున్నాయి. హజ్రత్ ముఆవియా రజి ఖైసారియా చేరుకొని ముట్టడి చేశారు. రోమన్ సైనికులు అప్పుడప్పుడు ఇస్లామీయ సైన్యంపై దాడులు చేసేవారు. ఓటమితో తిరిగి కోటలోకి చేరుకొని ద్వారాలు మూసుకునేవారు. ఈ ముట్టడికాలం రోజు రోజుకు పెరుగుచుండడం వలన ఒకరోజు హత్యచేయడమా హతమైపోవడమా అనే నినాదంతో రోమన్ సైనికులు బయటికి వచ్చారు. కాని ఓటమిపాలైనారు. ఎంత ఘోరముగా ఓటమిని చవిచూశారనగా యుద్ధ మైదానంలో వారి 80వేల మంది సైనికులు హతులైయ్యారు. తరువాత రోజులలో జరిగిన దాడుల వలన ఈ సంఖ్య సుమారు 1 లక్షకు చేరుకున్నది. ఖైసారియా విజయం మరియు రోమన్ సైనికులు వినాశనం తరువాత ముసల్మానులు సంతృప్తిని, సురక్షితను పొందారు. ఈ మార్గం గుండా రోమన్‌లకు సహాయక సైన్యం చేరకుండా అడ్డుకోసాగారు. హజ్రత్ ముఆవియా యుద్ధ సంపదలో నుండి 5వ భాగంను మరియు విజయ వార్తను హజ్రత్ ఉమర్ రజికు పంపించారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ అమీరే ముఆవియా చాలా గొప్ప గొప్ప ఆయుధాలతో ముట్టడి చేశారు. నగరవాసులు చాలా సార్లు కోటలో నుండి బయటికి వచ్చి యుద్ధం చేసేవారు, కాని ప్రతిసారి ఓడిపోయేవారు. అయినా కూడ ముసల్మానులు నగరాన్ని ఆధీనపర్చు కోలేపోయారు. ఒకరోజు యూసూఫ్ అనబడే ఒక యూదుడు అమీరే ముఆవియా వద్దకు చేరుకొని నగర మధ్యలో ఉన్నటు వంటి కోటలోపలి వరకు చేరుకునే ఒక సురంగ మార్గమును గూర్చి తెలియజేశాడు. అలా కొంత మంది పరాక్రమవంతులు ఆ మార్గం గుండా కోటలోకి ప్రవేశించారు. ఆపై కోట ద్వారములు తెరిచారు. వెంటనే సైన్యం మొత్తం కోటలోకి ప్రవేశించింది. అలా ఆ నగరాన్ని జయించింది.

హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ రజి కూడ బద్రీ అనుచరులలో ఒకరు వారు కూడ ఈ యుద్ధంలో పాల్గొన్నారు. ఖైసారియా యుద్ధంలో వారు ప్రదర్శించిన వీరత్వంను గూర్చిన ఒక కథనము ఇలా గలదు. ఖైసారియాను ముట్టడించిన సమయంలో హజ్రత్ ఉబాదహ్ బిన్ సామత్ రజి ఇస్లామీయ నవయువకుల సైన్యానికి నాయకత్వంతను వహిస్తున్నారు. ఈ క్రమంలో వారు తమ సైన్యాన్ని ఉద్దేశించి ప్రసంగించడం కోసం లేచి నిలబడ్డారు, ఆపై పాపముల నుండి దూరంగా ఉండాలని, తమను తాము ఎల్లప్పుడు

ఆత్మపరిశీలన చేసుకోవాలని సూచించారు. ఆ తరువాత సైన్యాన్ని తీసుకొని యుద్ధం చేశారు, కాని తమ లక్ష్యాన్ని చేరుకోలేక పోయారు. మరల వారు తమ స్థావరాల వద్దకు వచ్చి వీరోచితముగా పోరాడాలని, అమరత్వానికి వెనకాడకూడదని ఉత్సాహాన్ని నింపారు. ఇంత పెద్ద సైన్యంతో యుద్ధం చేసిన ఆశించిన ఫలితం లభించకపోవడం వలన ఆశ్చర్యాన్ని వ్యక్తపరిచారు. ఆపై ఇలా అన్నారు. ఓ ఇస్లాం సంరక్షకులారా! బైఅతే అక్బాలో పాల్గొన్న పర్యవేక్షకులలో నేనే అందరి కంటే చిన్నవాడిని. అయినా కూడ నాకు చాలా పెద్ద జీవితం లభించినది. అల్లాహ్ నా పక్షంలో తీర్పునిచ్చాడు. అందుకే నేను ఇన్ని రోజులు ప్రాణాలతో ఉండి నేడు మీతో పాటు ఈ యుద్ధంలో పాల్గొన్నాను. ఎవరి హస్తములో నా ప్రాణాలు ఉన్నాయో అతని ప్రమాణం! నేను విశ్వాసుల జమాఅత్ సహాయంతో అవిశ్వాసులపై ఎప్పుడు యుద్ధం చేసిన కూడ వారు యుద్ధ మైదానాలను ఖాళీ చేసి వెళ్ళిపోయేవారు. అనగా మనమే జయించేవారము. అల్లాహ్ తాలా మనకు విజయాన్ని అందించేవాడు. కాని నేడు మీరు వారితో యుద్ధం చేస్తున్నారు అయినా కూడ వారిని ఓడించలేక పోవుచున్నారు ఎందుకని?. మరల వారికి ఈ విషయంలో కల్గిన ఆందోళనను ఈ పదాలలో తెలియజేశారు. మీ గురించి నేను రెండు విషయాలలో భయపడుచున్నాను. మీలో కొందరు ధగాకోరులున్నారు. లేదా మీరు స్వచ్ఛతతో యుద్ధం చేయడం లేదు. ధగా కోరులై ఉండవచ్చును, లేదా స్వచ్ఛతతో యుద్ధం చేయడం లేకపోవచ్చును. ఆ తరువాత లేదా అట్టి యుద్ధ సమయంలో వారిలో స్వచ్ఛత లేకుండెను. ఆ తరువాత వారు సైన్యాన్ని ఉద్దేశించి మీరు స్వచ్ఛమైన మనస్సుతో అమరత్వంను కోరుకోండి అని ప్రసంగించారు. ఆపై మరల ఇలా అన్నారు. చివరికి అల్లాహ్ తాలా విజయాన్ని ప్రసాధించేవరకు లేదా అమరత్వం లభించు వరకు నేను మీ అందరి కంటే ముందే ఉండి పోరాడుతాను. ఏ మాత్రం వెనుకడుగు వేయను అని అన్నారు. ఈ క్రమంలోనే రోమన్‌లు మరియు ముసల్మానుల మధ్య భీకరముగా యుద్ధం జరుగుచున్నప్పుడు ఉబాదహ్ బిన్ సామత్ రజి తమ గుర్రంపై నుండి క్రిందికి దూకి యుద్ధం చేయడం ప్రారంభించారు. ఉమైర్ బిన్ సఅద్ అనే అన్సారి ఉబాదహ్ రజికు నేలపై ఉండి యుద్ధం చేయడాన్ని చూసి ఆ విషయాన్ని ఇస్లామీయ సైనికులందరికి చేరవేశారు. ఆపై అందరు వారి రజి వలే యుద్ధం చేయండి అని సూచించారు. అలా అందరు రోమన్‌లతో భీకర యుద్ధం చేశారు, ఫలితముగా రోమన్‌లు ఓటమికి గురై పారిపోయారు. చివరికి వారు పారిపోయి నగరంలోని తమ కోటలలో దాచుకున్నారు.

ఖైసారియాను ముసల్మానులు ఏ విధముగా జయించారో అదే విధముగా ఈ యుద్ధాన్ని కూడ ముసల్మానులు జయించారు. హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజి కాలంలో కూడ ముసల్మానులు ఒకసారి ఈ ప్రాంతాన్ని జయించారు. కాని తరువాత వారు ఆ ప్రాంతాన్ని ఖాళి చేయవలసి వచ్చింది. మొత్తానికి ఈ రెండు సరిహద్దులు ముసల్మానుల ఆధీనంలోకి రావడం వలన హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి సముద్ర మార్గాల నుండి ఎలాంటి ఆపద తలెత్తదని సంతృప్తిని వ్యక్తపరిచారు.

(సయ్యిదినా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజమ్, హైకల్, పుట 357-359, ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్)( సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్, సేలాబి, పుట 735-736, 744-745, అల్ ఫారూఖ్ ట్రస్ట్ ఖాన్ ఘడ్ జిల్లా ముజఫ్ఫర్ ఘడ్ పాకిస్తాన్) (అల్ ఫారూఖ్ షుబ్లీ నుఅమాని, పుట 140-141, దారుల్ ఇషాఅత్ కరాచి 1991).

ఈ ఘటన మరియు ప్రస్తావనలు ఇక ముందు కూడ కొనసాగును. ప్రస్తుతం ఇప్పుడు నేను కొందరు మృతులను గూర్చి తెలియజేస్తూ, జుమా నమాజ్ తరువాత వారి జనాజ నమాజ్‌లను కూడ చదివిస్తాను.

మొదటి ప్రస్తావన గౌ॥ మౌల్వీ కే ముహమ్మద్ ఉలువ్వీ మాజి ముబల్లిఘ్ కేరళా గారి శ్రీమతి గౌ॥ ఖదీజా గారిది. వీరు కొన్ని రోజుల క్రితం 80 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలి తండ్రి గౌ॥ కోహిని మోహియొద్దీన్ గారు కేరళాకు చెందిన ప్రారంభ అహ్మదీయులలో ఒకరు. కావున మృతురాలికి చిన్న వయస్సులోనే అహ్మదియ్యత్‌ను స్వీకరించు భాగ్యము లభించినది. మృతురాలు ఎంతో కృతజ్ఞవంతురాలు, సహనశీలురాలు, నమాజ్ మరియు ఉపవాసాలను క్రమం తప్పకుండా సమయానుకూలంగా సల్పేవారు. ధార్మికత గలవారు, పేదల పెన్నిది, ఆతిథ్య మర్యాదలు చేయువారు, పొదుపును పాటించునట్టి ఉత్తమ గుణవంతురాలు. మృతురాలి భర్త ముబల్లిఘ్ అయినందున ఎక్కువ రోజులు పర్యటనలలోనే ఉండేవారు. అయినా కూడ మృతురాలు ఎంతో ఒర్పుతో జీవనాన్ని కొనసాగించారు. ఏనాడు కూడ ఎలాంటి అభ్యంతరాన్ని వ్యక్త పర్చలేదు. వారి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, 5 గురు కుమార్తేలు గలరు. మృతురాలు వసియ్యత్ చేశారు. వీరి పెద్ద కుమారుడు కే మహ్మూద్ గారు కూడ ముబల్లిఘ్ పరంపరకు చెందిన వారే, 54 సంవత్సరాల వయస్సులో కిడ్నీలు పనిచేయక పోవడం వలన మృతి చెందారు. మృతురాలి చిన్న కుమారుడు కూడ ముఅల్లిమ్ పరంపరకు చెందినవారు. 5 గురు కుమార్తెలను కూడ ముబల్లిఘ్‌లకు ఇచ్చి వివాహం జరిపించారు. అల్లాహ్ తాలా మృతురాలిపట్ల కరుణా దృక్పథంతో వ్యవహరించుగాకా! ఆమీన్.

మరో ప్రస్తావన మలిక్ సుల్తాన్ రషీద్ ఖాన్ కోట్ ఫతహ్ ఖాన్ గారిది. వీరు మాజీ అమీర్ జిల్లా అటక్‌గా వుండిరి. ఈ మలిక్ సుల్తాన్ రషీద్ ఖాన్ గారు 22-23 ఆగస్టు తేదీన మధ్య రాత్రి మృతి చెందారు. ఇన్నాలిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తఆలా కృపానుసారము వీరు వసియ్యత్ చేసి వుండిరి. వీరి తండ్రి కర్నల్ మలిక్ సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ గారు 23 సం॥ల వయసులో 1923వ సం॥లో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ హస్తమున బైఅత్ చేసిరి. తమ వంశములో ఒక్కరే అహ్మదీగా వుండిరి. తర్వాత వారి వివాహమైనది. చౌధ్రీ ముహమ్మద్ ఫతహ్ అహ్మద్ సియాల్ గారి కుమార్తె అయిన ఆయిషా సిద్ధీఖహ్ గారితో వీరి వివాహము జరిగినది. ఈ వివాహము హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ గారే జరిపించిరి. వీరి అనగా సుల్తాన్ రషీద్ ఖాన్ గారి దాద (తాత) పేరు మలిక్ సుల్తాన్ సుర్‌ఖురు ఖాన్ వుండెను. వీరికి ఆంగ్ల రాజు ఆస్థానములో చాలా గొప్ప స్థాయి ఇవ్వబడెను. దర్బారులో (ఆస్థానములో) కుర్చీ ఇచ్చేవారు. తమ కుమారుడు సుల్తాన్ ముహమ్మద్ ఖాన్ గారు అహ్మదీ అయిన నాలుగు సంవత్సరముల తర్వాత వీరికి అహ్మదియ్యత్ స్వీకరించే అనుగ్రహము లభించినది. మలిక్ రషీద్ ఖాన్ గారి జమాఅత్ సేవలు 96 క్రీ.శ. నుండి 99 క్రీ.శ. వరకు అనంతరం 2005 క్రీ.శ. నుండి 2014 క్రీ.శ. వరకు అమీర్ అటక్‌గా సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. మృతి చెందినప్పుడు కూడ వీరు సదర్ జమాఅత్ ఫతహ్ ఖాన్‌గా వుండిరి. మాజీ గవర్నర్ పశ్చిమ పాకిస్తాన్ మీర్ ముహమ్మద్ ఖాన్‌కు వీరు బంధువులు. కాని ఆ కుటంబము ప్రాపంచికములో పడి వుండెను. వీరి తండ్రి అహ్మదీ అయిన తర్వాత ప్రాపంచికమును పూర్తిగా వదల లేదు కాని ప్రపంచములో వుంటూ ధర్మమునకు ప్రాధాన్యతనిచ్చిరి. ఇదే విశిష్టత మలిక్ సుల్తాన్ రషీద్ ఖాన్ గారికి అబ్బినది. వారు కూడ మొదట 1/10 భాగము వసియ్యత్ చేసిరి. అనంతరం 1/7 భాగము వసియ్యత్ చేసిరి. అనంతరం ఆస్తుల భాగము చందా కూడ చెల్లించిరి. ఆస్తులపై 1/10 భాగము వసియ్యత్ చేసిరని నేను భావిస్తున్నాను. మిగతా ఆదాయముపై 1/7 భాగము వసియ్యత్ చేసి వుండిరి. వీరి సోదరి రాషిదహ్ సయ్యాల్ ఇట్లనిరి. ఖలీఫతుల్ మసీహిర్రాబె ఒకసారి నాకిట్లు వ్రాసిరి. మీ తండ్రి అహ్మదియ్యత్ కొరకు ఒక నగ్న ఖడ్గముగా వుండిరి. మీ సోదరులలో కూడ ఇదే ప్రత్యేకత గలదు. వారు మలిక్ రషీద్ గారి గురించి ఇట్లనిరి. మా సోదరునికి ఖిలాఫత్‌తో చాలా గట్టి సంబంధముండెను. ఖలీఫతుల్ మసీహ్ ప్రతి ఆదేశమును తక్షణమే పాటించేవారు. అల్లాహ్ తఆలా కృపానుసారము వారు ఖిలాఫత్‌కు నమ్మకమైన సేవకులుగా వుండిరి. పూర్తి శ్రద్ధతో పని చేసేవారు. ఆధ్యాత్మికత కూడ వారిలో బాగా వుండెను. వారిని ఎవరైనా చూసినచో వారికి ఈ ప్రపంచముతో ఎలాంటి సంబంధము లేదని భావించేవారు. చాలా వినయము పాటించేవారు. అల్లాహ్ తఆలాతో వారికున్న సంబంధము గురించి ఎక్కువగా మాట్లాడేవారు కాదు. కాని అల్లాహ్ తఆలాతో చాలా గట్టి బంధముండెను. రాత్రింబవళ్లు వారు ప్రతి ఒక్కరి కొరకు మిత్రులకు, బంధువులకు, పరిచయము లేని వారి కొరకు సైతం దుఆలు చేసేవారు. మిత్రులు, కటుంబీకులు, ఇతరులు సైతం ఎన్నడు వారి తలుపు దగ్గరి నుండి ఒట్టి చేతులతో ఎవరు తిరిగి పోలేదు. వారి దాతృతంతో అనేకులు అనవసర లబ్ది సైతం పొందారు. కాని ఎవ్వరిని ఒట్టి చేతులతో పంపించేవారు కాదు. ఒక మహిళ నా సోదరి కుమార్తె వద్దకు ఇచ్చి ఇట్లు చెప్పెను. సుల్తాన్ రషీద్ ఖాన్ గారి డబ్బులతో ఇంట్లో పొయ్యి వెలిగే బీదల పరిస్థితి ఇప్పుడెలా! అనగా వారు సుల్తాన్ రషీద్ గారి సహాయముతో పూట గడిపేవారు. వారు ఎంత వరకు దాతృతం చేశారో మాకు సరిగ్గా తెలియదు. నా సోదరి కుమార్తె ఒకరోజు వారిని ఇట్లడిగెను. మీరు ప్రజలకు ఇంత సేవ చేస్తారు, ప్రజలు మిమ్ములను గుర్తుంచుకుంటారా, గౌరవిస్తారా? బదులుగా వారిట్లనిరి. బహుశా వారు గర్తుంచుకోరు. కాని నా ఉద్దేశం కేవలం అల్లాహ్ తఆలా నాతో సంతృప్తి చెందడమే నా ఉద్ధేశము. వారి సోదరి నయీమా గారిట్లు తెలిపిరి. నా సోదరునికి ప్రచారము పట్ల చాలా ఆసక్తి వుండెను. చాలా సత్యస్వభవాకులు వారి వలన సన్మార్గము పొందిరి. వచ్చిపోయే ప్రతి ఒక్కరికి సందేశము అందించేవారు. జమాఅతేతర స్నేహితులు సాయంత్రం ఇంటికి వచ్చి గంటల కొద్ది మసీహ్ మరణము గురించి చర్చించేవారు. ఇందులో ప్రమాదము కూడ వుండెను. ప్రార్థన గురించి కూడ చాలా విచిత్రమైన ఉత్సాహము వుండెను. గది తలుపులు మూసివేసి అల్లాహ్ తఆలాతో దుఆలు చేసేవారు. అల్లాహ్ తఆలా వారిని దివ్య స్వప్నములు, దివ్య వాణులతో సైతం సత్కరించెను. ఒకసారి ఐబటాబాద్ వేసవి కాలములో వెళ్లిరి. అనుకోకుండా ఆర్థిక ఇబ్బందులతో తలక్రిందులైరి. దుఆ తప్ప మరేమి చేసే అవకాశము లేకుండెను. ఉదయం విహారము కొరకు గుబురుగా వున్నటువంటి వృక్షముల వద్ద నుండి వెళ్తుండిరి. అప్పుడు గట్టిగా స్పష్టముగా ఇట్లు వినిపించెను. **లా తఖ్నతూ మిర్రహ్మతిల్లాహ్.** అనగా అల్లాహ్ కరుణతో నిరాశ చెందకుము.

మాజీ అమీర్ జిల్లా జుబైరీ గారి సతీమణి గారిట్లు తెలిపిరి. వారు తమ సోదరికి ఇట్లు తెలిపిరి. జిల్లా మీటింగ్ కొరకు హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె హయాంలో వారి వద్ద నివాసముండిరి. ముఖముపై కొంత ఆందోళన కనిపిస్తుండెను. కారణము అడగగా ఇట్లు తెలిపిరి. ఒక ప్రసంగము చేయవలసి వున్నది కాని ఏమాత్రం తయారి కాలేదు. రెండవ రోజు ఉదయం చాలా సంతోషంగా కనిపిస్తుండిరి. ఉదయం అల్పహారం కొరకు వచ్చినప్పుడు ఇట్లనిరి. రాత్రి హజ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాలిస్ రహిమహుల్లాహు తఆలా కలలో వచ్చి మొత్తం ఉపన్యాసము కొద్ది సమయములోనే వ్రాయించిరి. అల్‌హందులిల్లాహ్ నా ఉపన్యాసము సిద్ధమైనది. అల్లాహ్ తఆలాపై వారికి ఎంత నమ్మకముండెననగా గ్రామములో ఒంటరిగా శత్రువుల మధ్య వుంటూ అనేక సంవత్సరములు జీవితము గడిపిరి. ఎలాంటి భయము, ఆందోళన లేకుండెను. దైవ ఆదేశము లేనిదే ఆకు కూడ రాలదని అనేవారు. ఒకసారి వారి పని మనిషి ఏమి ఇవ్వకుండా ఒక యాచకుణ్ణి తిరిగి పంపదలచెను. వారిట్లనిరి. అల్లాహ్ తఆలా నన్ను ఒకరికి సహాయకునిగా చేస్తున్నప్పుడు అతనిని తిరిగి పంపు వాడిని నేనెవడిని. అన్ని రకాల విద్యా సంభాషణలో అనుభవజ్ఞులై వుండిరి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను అనేకసార్లు చదివిరి. చాలా విభిన్న విశిష్టతలు కలిగి వుండిరి. నమాజులు, ఉపవాసములు పాటించేవారు. మాషాఅల్లాహ్! తహజ్జుద్

సలుపేవారు, దుఆలు చేసేవారు, మంచి వివేకముతో మాట్లాడేవారు. ప్రతి విషయమును ప్రచార సందేశముతో ముగించేవారు. అల్లాహ్ తఆలా వారిని క్షమించి, కరుణించుగాక!

మరో ప్రస్తావన గౌ॥ అబ్దుల్ ఖయ్యూమ్ ఇండోనేషియా గారిది. ఆగస్టు 25వ తేదీన 82 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. వీరు పాకిస్తాన్, భారత దేశము కాక విదేశీ మొదటి ముబల్లిఘ్ అయిన మౌలానా అబ్దుల్ వాహిద్ స్మాత్రి కీ॥ శే॥ గారి కుమారులు. ఇండోనేషియాలోని ప్రఖ్యాత టెక్నికల్ పాఠశాల నుండి వారు కెమికల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ డిగ్రీ పొందిరి. అనంతరం ప్రభుత్వ ప్రోత్సాహకముతో పై చదువులకు ఫ్రాన్స్ వెళ్లిరి. అక్కడ పెట్రోలియమ్ ఎకనామిక్స్‌లో మాస్టర్స్ డిగ్రి పొందిరి. తర్వాత మినిస్టరి ఆఫ్ ఎనర్జి, మినరల్ సర్వీసెస్‌లో ఉద్యోగిగా చేరిరి. అక్కడ వివిధ పదవులలో పని చేసిరి. పదవి విరమణ పొందిన తర్వాత కూడ ఆ శాఖ నిపుణులుగా వారితో సేవలు తీసుకోబడెను. అనంతరం 73 సంవత్సరముల వయసులో వారు యూనివర్సిటి ఆఫ్ ఇండోనేషియా నుండి చాలా కష్టపడి కెమికల్ ఇంజనీరింగ్‌లో పి.హెచ్.డి. పట్టా పొందిరి. వారు దేశము కొరకు చాలా గొప్ప సేవలందించారు. తర్వాత 73 సం॥లో వారు గవర్నమెంట్ కోలిఫాండ్ నేచురల్ గ్యాస్ గురించి ఒక ఫార్మూలా సిద్ధము చేసిరి. అప్పుడు 1974 సం॥ నుండి 2000 సం॥ వరకు ప్రభుత్వమునకు దీని వలన 110 బిలియన్ డాలర్ల లాభము కలిగినది. వాస్తవానికి అహ్మదీ ఎల్లప్పుడు దేశము, జాతి సేవకు సిద్ధముగా వుంటాడు. కాని ఇండోనేషియాలో కూడ ముల్లాల ప్రభావము వలన కొన్ని ప్రాంతాలలో అహ్మదియ్యత్‌కు తీవ్రమైన వ్యతిరేకత ఎదురగుతుంది. అయినను దేశము పట్ల విశ్వసనీయులుగా వుండుటయే మన కర్తవ్యము. వారికి సివిల్ సర్వేంట్‌గా ప్రభుత్వ అత్యున్నత స్థాయి పురస్కారం కూడ లభించెను. 2005వ సం॥లో రెండవ పెద్ద పురస్కారం లభించెను. ఇది సైన్యము కాని క్షేత్రములో చాలా ముఖ్యమైన సేవలందించేవారికి ఇవ్వబడుతుంది. వారి హీరోలను ఒక ప్రత్యేక ఖబ్రిస్తాన్‌లో సైనిక లాంఛనాలతో సమాధి చేస్తారు. కాని ఈ మృతులు అక్కడ సమాధి కాదలచుకోలేదు అందుకే వారు మృతి చెందినప్పుడు వారిని సైనిక లాంఛనాలతో మూసీల ఖబ్రిస్తాన్‌లో సమాధి చేయనైనది. చాలా అప్తులు, తమ సోదరులు, సోదరీమణులతో చక్కగా వ్యవహరించేవారు. దీనిపై వారు ఎల్లప్పుడు నడిచినారు. మురబ్బీలు, జీవిత సమర్పితులతో వారు సదా గౌరవ మర్యాదలతో వ్యవహరించేవారు. వారి చిన్న సోదరుడు బాసిత్ గారు మురబ్బీతో పాటు అమీర్ జమాఅత్ ఇండోనేషియాగా వున్నారు. వారు తమ క్రింది సిబ్బందితో చాల మర్యాదగా వ్యవహరించేవారు. వారి సిబ్బంది ఒకరు ఇట్లనిరి. నేను 9 సం॥ల వయసు నుండి వారి సంరక్షణలోనే వున్నాను. పాఠశాల ఫీసు మొదలగు ఖర్చులన్ని ఆ మృతులు భరించారు. వారి సత్ప్రవర్తన వలన నేను కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను పఠించిన తర్వాత బైఅత్ చేశాను. మృతుని దాతృతం, ఉదారత చాలా గొప్పగా వుండెను. ప్రజలతో ఎల్లప్పుడు ఒకే రకంగా ప్రవర్తించేవారు. తనపై ఎన్నడు గర్వ పడలేదు, తన పదవిపై కూడ ఎన్నడు గర్వపడలేదు. వారు ప్రభుత్వ ఉద్యోగములో వున్నప్పుడు గ్యాస్ కంపనీలో పనిచేయు సహోద్యోగి ఇట్లు తెలిపిరి. చాలా మేధావి, స్థిరత్వము కలిగి, శ్రమ జీవిగా వుండిరి. మృతులు చాలా ప్రసిద్ధి చెందిన అధికారిగా వుండిరి. అయినను చాలా వినమ్రతతో వుండేవారు. ఖిలాఫత్, జమాఅత్‌ను అమితంగా అభిమానించేవారు. జమాఅత్ కొరకు త్యాగము చేయవలసి వచ్చినప్పుడల్లా లేదా కష్టములు వచ్చినప్పుడు ఎంతో వినమ్రతతో సహాయము చేసేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహిర్రాబె ఇండోనేషియాకు వచ్చినప్పుడు వారింట్లోనే నివాసముండిరి. ప్రభుత్వ ఉద్యోగిగా వున్నప్పుడు పని చేస్తుండగా తాను అహ్మదీనని ఎన్నడు ఎక్కడ దాచలేదు. తర్వాత వ్యతిరేకత అధికమైనప్పుడు కూడ తాను అహ్మదీ అన్న విషయం ఎన్నడు రహస్యముగా వుంచలేదు. తమ స్నేహితులకు సందేశము అందించుటలో ముందుండేవారు. ఒక ప్రముఖ అహ్మదీ వ్యక్తిత్వముగా గుర్తింపుపొదిరి. ఒకసారి ఒక విద్యుత్తు కంపనీ సి.ఇ.ఓ. ఆ శాఖ మంత్రితో ఇట్లనెను. కొంత కాలము నుండి నీటి మట్టం తగ్గుతుంది. ఇదే పరిస్థితి కొనసాగినచో విద్యుత్తు ఉత్పత్తి నిలిపివేయవలసి వచ్చును. ఆ మంత్రికి వారి దుఆలపై కొంత నమ్మకముండెను. ఖయ్యూమ్ గారి వద్దకు వెళ్లమని చెప్పెను. నాకు సహకరించమని ఖయ్యూమ్ గారి వద్దకు అతడు వచ్చెను. కావున ఖయ్యూమ్ గారిట్లనిరి. నా సహాయము నువ్వు పొందలచినచో నా ద్వారా ఖలీఫతుల్ మసీహ్‌కు అనగా మా ఇమామ్‌కు ఉత్తరము వ్రాయుము. ఇలా జరగవలెనని దుఆ చేయుగలరని అతడు ఉత్తరము వ్రాసెను. ఇట్లనిరి. మంగళవారము అతడు ఈ ఉత్తరము పంపెను. మరుసటి రోజు కుండపోత వర్షము పడెను. తద్వారా డ్యామ్ పూర్తిగా నిండిపోయెను. జమాఅత్ కొరకు వారీ సేవలందించిరి. పారూన్‌లో హెడ్‌క్వార్టర్స్ కాంప్లెక్స్ నిర్మాణములో అనేక ఆటంకములు ఎదురగుచుండెను. అప్పటి ప్రధాన ప్రచారకులు మహ్‌మూద్ చీమా గారిట్లు తెలిపిరి. మృతులు ఇట్లు ధైర్యము చెప్పిరి. ఆర్థికంగా కొన్ని అవరోధాలు వుండెను. వాటిని నేను తీర్చుతానని, మొత్తం ఖర్చు భరిస్తానని చెప్పిరి. అనంతరం ఖర్చు చేసిరి. తద్వారా రెండు సంవత్సరములలోనే మస్జిద్ మొత్తం నిర్మించబడెను. కేంద్ర అతిథి గృహము, ముబల్లిఘీన్ల క్వార్టర్లను అధికంగా వారే నిర్మించారు. నాలుగు క్వార్టర్ల వంద శాతం నిర్మాణ ఖర్చులు మృతులు స్వంతంగా భరించిరి. ఎమ్.టి.ఏ.ఇండోనేషియా ఆరంభ రోజులలో సుమారు మొత్తం ఖర్చులన్నిటిని మృతులు, వారి సతీమణి చెల్లించిరి. పశ్చిమ జకార్తాలో స్టూడియోగా వారి గృహమును ఉపయోగించేవారు. సేవకుల అలవెన్సులు సైతం మృతుని ద్వారా చెల్లించబడేవి. ఇండోనేషియాలో హోమియోపేథి ఆరంభమైనప్పుడు మందుల నుండి క్లీనిక్ స్థలము వరకు అన్ని ఖర్చులు మృతుల కుటుంబమే భరించెను. వాహిద్ సీనియర్ హైస్కూల్ ఆరంభ నిర్మాణ ఖర్చులు కూడ మృతుని కుటుంబ విరాళాలతోనే సమకూర్చబడెను. అందులో ఎక్కువ భాగము వీరే చెల్లించేవారు. ఖాదియాన్‌లో ఇండోనేషియా గెస్ట్ హౌస్ సరాయె అయ్యూబ్ నిర్మించబడుతుంది. దాని కొరకు కూడ వీరే అధికంగా ఆర్థిక సహాయము అందించారు. మృతుడు కేంద్రమునకు చుట్టు చాలా స్థలము కొనుగోలు చేసి నివాసము కొరకు జమాఅత్‌నకు అందించారు. మాసూమ్ అహ్మద్ ప్రిన్సిపాల్ జామిఅహ్ అహ్మదియ్యహ్ ఇండోనేషియా గారిట్లు వ్రాసిరి. కొన్నిసార్లు కార్యవర్గ సమావేశములో మీటింగ్ అయినప్పుడు చాలా సుదీర్ఘ చర్చ జరిగేది. వారి చిన్న సోదరుడు అయిన అమీర్ గారు ఇక విషయమును ఇక్కడితో ముగించండి అని అన్నప్పుడు వెంటనే మౌనము దాల్చి తమ అభిప్రాయముపై మరింత చర్చించేవారు కాదు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించేగాక!

మరో ప్రస్తావన దావూదహ్ రజాఖీ యూనుస్ బేనిన్ గారిది. వీరు ఆగస్టు 27వ తేదీన 74 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. ఈ మృతులు బేనిన్ ఆరంభ అహ్మదీయులలో ఒకరు. తమ కుటుంబములో ఒక్కరే అహ్మదీయులు. 1967 సం॥లో తమ పెద్ద సోదరుడు జిక్రుల్లాహ్ దావూద్ గారు కీ॥ శే॥ బేనిన్‌లో మొట్ట మొదటి అహ్మదీయులు. వారి ద్వారా వీరు అహ్మదియ్యత్ స్వీకరించిరి. వారి భార్య, పిల్లలు అహ్మదీయులు కాదు. అల్లాహ్ తఆలా వారికి కూడ అనుగ్రహము ప్రసాదించుగాక! మియాఁ ఖమర్ అహ్మద్ మిష్నరి ఇంచార్జి గారిట్లు వ్రాసిరి. అహ్మదియ్యత్ స్వీకరణ సంఘటనను మృతి చెంణా కంటే ముందు ఇట్లు తెలిపిరి. నా పెద్ద సోదరుడు జిక్రుల్లాహ్ దావూద్ నైజేరియాలో అహ్మదియ్యత్‌ను స్వీకరించినట్లు వార్తలు అందినప్పుడు ప్రజలు వివిధ రకాలుగా మాట్లాడుకోసాగిరి. కావున నేను వారితో భేటి అయ్యేందుకు నైజేరియా వెళ్లాను. అలైసల్లాహ్ ఉంగురము పెట్టుకున్నందుకు నేను తక్షణమే వారిని ఈ ఉంగురము ఎలాంటిది? మీ మతములో దీనికి గల ప్రాధాన్యత ఏమిటి ? అని ప్రశ్నించాను. వారిట్లు సమాధానమిచ్చారు. దీని మీద పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తి వ్రాసి వున్నది. అల్లాహ్ తఆలా తన దాసునికి సరిపోడా అనేదే దీని అర్థము. అహ్మదియ్య జమాఅత్ స్థాపకులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియానీ అలైహిస్సలాం మాకు ఇదే బోధించారు. అహ్మదియ్యత్ అనగా ఇస్లాంకు భిన్నమైన మతమా అని నేను సోదరుణ్ణి ప్రశ్నించాను. ఏ ఇమామ్ కొరకు మీరు ఎదురు చూస్తున్నారో అతడు అవతరించాడు. ఇదే మా వాదన. ఇదే నిజమైన ఇస్లాం. ఇంకా ఇట్లు తెలిపిరి. ఈ విషయమును విన్న తర్వాత నేను హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పుస్తకములను చదవడం ప్రారంభించాను. ఇస్లాం తత్వజ్ఞానము అను పుస్తకమును పఠించాను. అనంతరం నేను అహ్మదియ్యత్‌ను స్వీకరించాను. బేనిన్‌లో గొప్ప విద్యావేత్తలలో ఒకరిగా వీరు పరిగణించబడుతారు. వీరు ఫ్రాన్స్‌లో బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో మాస్టర్స్ చేశారు. బేనిన్‌లో విద్యుత్తు, నీటి నేషనల్ డైరెక్టర్ పదవిలో వీరు పదవి విరమణ పొందారు. చాలా గంభీరత, మంచి వ్యక్తిత్వం గల వారు. నమాజులను క్రమం తప్పకుండా సలుపడమే కాక తహజ్జుద్ నమాజ్ సలుపేవారు, వినమ్రులైన వ్యక్తులు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, ఖలీఫాలతో అంతులేని ప్రేమాభిమానం వుండెను. వారి పుస్తకములను పఠించుట వారి దినచర్యగా వుండెను. అనేక జమాఅత్ పదవులను అలంకరించారు. బేనిన్ జమాఅత్ కొరకు వారు అనేక సేవలందించారు. చైర్మన్ హ్యూమేనిటి ఫస్ట్ పదవిలో మొదటి నుండి వుండిరి. వీరు వైద శిబిరములు నిర్వహించేవారు. స్వయంగా వైద్యులతో కలిసి వెళ్లి పొద్దంతా భోజనము చేయకుండానే ప్రజా సేవలో నిమగ్నమై వుండేవారు.

డాక్టర్ ఖమర్ అహ్మద్ అలీ గారిట్లు తెలిపిరి. బేనిన్‌లో వైద్యునిగా సేవలందించు అనుగ్రహము నాకు లభించినది. వైద్య శిబిరముల వలన అలసట అయినను లేదా ప్రయాణము వలన ఆలస్యము అయినను నేను వారిని రాత్రి చాలా సుదీర్ఘ తహజ్జుద్ నమాజ్ సలుపుతున్నట్లు చూశాను. ఎప్పుడు నాకు మెలకువ వచ్చినను వారిని తహజ్జుద్ చదువుతున్నట్లు చూశాను. ముజఫ్ఫర్ అహ్మద్ జఫర్ ముబల్లిఘె సిల్సిలహ్ ఇట్లనిరి. ఎప్పుడు ఏ ఉపన్యాసము చేసినా ఎంతో బాధతో బైఅత్ నిబంధనలు తెలుపుతు వాటిని ఆచరించాలని చెప్పేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దివ్యవాణి అలైసల్లాహు బికాఫిన్ అబ్దహును ఎప్పటి వరకైతే ఒకరు అర్థము చేసుకోరో అప్పటి వరకు అతడు ప్రాపంచికములోనే మునిగి పోవునని చెప్పేవారు.

ఇంకా అమీర్ గారిట్లు వ్రాసిరి. 2006వ సం॥లో జమాఅత్‌కు 31 ఎకరాల భూమిని వారు విరాళంగా అందించారు. 2021 సం॥లో నేను వారితో ఇట్లు అభిలాషను తెలిపితిని. బేనిన్‌లో మద్రసతుల్ హిఫ్జ్ బిల్డింగ్ నిర్మించి జమాఅత్‌కు కానుకగా అందించండి. వారు చాలా ఆనందముతో హస్యించి ఇన్‌షాఅల్లాహ్ అని అనిరి. ఆ పని ప్రారంభమైనది కూడ. జమాఅత్ పిల్లలు చదువుకున్నచో బేనిన్ జమాఅత్ ఆఫ్రీకాలోని పెద్ద పెద్ద జమాఅతులలో ఒకటగును. జమాఅత్ విలువైన పుస్తకములను వారు పిల్లలకు కానుకగా అందించేవారు. అనాథ ఆశ్రమమునకు వెళ్లినప్పుడు అక్కడి ఇంచార్జి డాక్టర్ వలీద్ గారికి ఇట్లు ఉపదేశము చేసిరి. ఈ పిల్లల ఆరోగ్యము, రక్షణకు చాలా శ్రద్ధ చూపండి. వీరు మన, జమాఅత్ పిల్లలు. మనమందరము వీరికి తల్లిదండ్రులము. దుఆలు కూడ చేశారు. వారిని దీవించారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి స్థాయి అంతస్థులను పెంచుగాక! నమాజ్ తర్వాత నేను వీరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థనలు చదివింతును.

---ఖుత్బా సానియా---

# జుమా ప్రసంగము

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు కాలానికి చెందిన సంఘటనల గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. ఈ రోజు యర్మూక్ యుద్ధంను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. యర్మూక్ యుద్ధంను గూర్చిన విషయంలో వివిధ రకాల కథనాలు పొందుపర్చబడ్డాయి. వాటిలో ఒక కథనమేమనగా, ఈ యర్మూక్ యుద్ధం హిజ్రి 15వ సంవత్సరంలో జరిగింది. మరి కొందరు ఈ యుద్ధం హిజ్రి 13వ సంవత్సరంలో దిమిష్కస్ యుద్ధం కంటే ముందే జరిగిందని పేర్కొన్నారు. మరొక కథనములో హజ్రత్ ఉమర్ రజికు అన్నిటి కంటే ముందు యర్మూక్ విజయమును గూర్చిన శుభవార్త లభించినదని పేర్కొనడం జరిగింది. అప్పటికి హజ్రత్ అబూబకర్ రజి మృతి చెంది కేవలం 20 రోజులే గడిచింది. మరి కొందరు మాత్రం దిమిష్కస్ విజయమే ముందుగా లభించదని పేర్కొన్నారు.

హజ్రత్ ఉమర్ రజి సయీద్ బిన్ ఆమిర్ నాయకత్వంతో పంపిన సైన్యం ఇంకా చేరలేదు. మరోవైపు రోమన్ సైన్యంపు రాకనుగూర్చి, వారి ఆయుధ సామాగ్రిని గూర్చి తెలుసుకున్న ముసల్మానులు లోలోపల భయపడసాగారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి రోమన్ సముద్ర మార్గం ద్వారా, రహదారుల ద్వార కెరటాల వలే ఎగిసిపడుతూ వస్తున్నారు,

అల్లాహ్ అల్లాహ్ మీరు అరబ్ రక్షకులు, ఇస్లాంకు సహాయకులు. వారు రోమన్‌ను కాపాడే వారు అన్యారుధులకు సహాయకులు. ఓ అల్లాహ్ ! ఇవి నీ ప్రత్యేక రోజులు. ఓ అల్లాహ్! నీ దాసులపై నీ సహాయాన్ని అవతరింప జేయుము. అమర్ బిన్ ఆస్ ఇలా ఉచ్చరిస్తూ అటు ఇటు తిరిగేవారు. ఓ ప్రజలారా! మీ చూపులను క్రిందికి వాల్చుము. మోకళ్ళపై కూర్చొనుము. మీ బర్చీలను గట్టిగా పట్టుకొనుము. మీ మీ చోటులో మీ మీ వరుసలో నిలకడగా ఉండుము. మీ శత్రువులు మీపై దాడి చేయుటకు వచ్చినచో ముందుగా వారికి అవకాశంను ఇవ్వుము. వారు మీ బర్చీల మెన వరకు చేరుకున్నచో సింహం వలే వారిపై దాడులు చేయండి. నిజాయితిని ఇష్టపడే దేవుని ప్రమాణం! అతడు అందుకు పుణ్యఫలమును అందిస్తాడు, అబద్ధాన్ని అయిష్టపడుతాడు. అందుకు శిక్షిస్తాడు, ఉపకారానికి పరోపకారం చేస్తాడు.

అనగా అల్లాహ్ తన మార్గము నందు విశ్వాసులు యుద్ధము చేయుట వలన వారి ప్రాణములను వారి ధనములను వారికి స్వర్గము లభించుననే (వాగ్దానము చేసి) కొనినాడు. కనుక వారు తమ శత్రువులను చంపుదురు, లేదా వారే చంపబడుదురు. దేవునితో వ్యాపారము చేయువారు, దేవుని పొరుగువారయ్యేవారు ఎక్కడున్నారు. ఈ పిలుపు ఎవరి చేవిలో పడెనో అతడు అచేతనంగా తిరిగి వచ్చెను. తద్వారా పారిపోతున్న సైన్యము మరల నిలదొక్కుకొనెను.

ఈ యుద్ధ ఫలితము ఇట్లుండెను. అల్లాహ్ తఆలా ఇలా విజయము ప్రసాదించెను. ఏది ఏమైనప్పటికి ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. ఇక ముందు కూడ ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 సెప్టెంబర్ 2021, ( 17 తబూఖ్ 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు కాలానికి చెందిన సంఘటనల గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. ఈ రోజు యర్మూక్ యుద్ధంను గూర్చి ప్రస్తావించడం జరుగుతుంది. యర్మూక్ యుద్ధంను గూర్చిన విషయంలో వివిధ రకాల కథనాలు పొందుపర్చబడ్డాయి. వాటిలో ఒక కథనమేమనగా, ఈ యర్మూక్ యుద్ధం హిజ్రి 15వ సంవత్సరంలో జరిగింది. మరి కొందరు ఈ యుద్ధం హిజ్రి 13వ సంవత్సరంలో దిమిష్కస్ యుద్ధం కంటే ముందే జరిగిందని పేర్కొన్నారు. మరొక కథనములో హజ్రత్ ఉమర్ రజికు అన్నిటి కంటే ముందు యర్మూక్ విజయమును గూర్చిన శుభవార్త లభించినదని పేర్కొనడం జరిగింది. అప్పటికి హజ్రత్ అబూబకర్ రజి మృతి చెంది కేవలం 20 రోజులే గడిచింది. మరి కొందరు మాత్రం దిమిష్కస్ విజయమే ముందుగా లభించదని పేర్కొన్నారు.

(తారీఖే దమిష్క్‌ల్ కబీర్ లి ఇబ్నే అసీర్, సంపుటటి 2, పుట 141-143, దారుల్ ఫికర్ బెహ్‌రూత్ 1995).

మొత్తానికి దిమిష్కస్ విజయ శుభవార్తకు చెందిన కథనము సరైనదిగా అనిపిస్తుంది. సాక్షాధారాలను చూసినచో మనకు ఇదే తెలుస్తుంది. యర్మూక్ యుద్ధం మనకు హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు కాలంలో జరిగినట్లుగానే తెలుస్తుంది. రోమన్ సైన్యం ఓటమిని చవిచూసి దిమిష్కస్ మరియు హమస్ నుండి పారిపోయి అంతాకియాకు చేరుకున్నది. అంతాకియా సిరియా దేశపు సరిహద్దు నగర ప్రాంతము. అరబ్‌లు సిరియా దేశానంతటిని జయించారని క్రైస్తవులు హర్కిల్‌కు ఫిర్యాదు చేశారు. అందుకు హర్కిల్ సైన్యంలోని గౌరవనీయులైన, వివేకవంతులైన సేనాధిపతులను తమ ఆస్థానానికి పిలిచి అరబ్‌లు సైనిక పరంగా, బలంపరంగా, ఆయుధాల పరంగా మీ కన్న బలహీనంగానే ఉన్నప్పటికి మీరు వారిని ఎందుకు ఎదురించలేక పోవుచున్నారు అని అడిగాడు. మీరు ఎందుకు వారితో యుద్ధం చేయలేక పోవుచున్నారు అని ప్రశ్నించాడు. అందుకు వారు సిగ్గుతో తల దించుకున్నారు. ఎవరు కూడ ఎలాంటి సమాధానంను ఇవ్వలేదు. కాని ఒక అనుభవజ్ఞుడైన వృద్ధుడు ఇలా సమాధానం ఇచ్చాడు. అరబ్‌ల సుగుణాలు మన గుణగణాలకంటే ఎంతో ఉత్తమమైనవి. వారు రాత్రివేళలో ప్రార్ధనలు చేస్తుంటారు, పగటి వేళలో ఉపవాసాలను పాటిస్తుంటారు. ఎవరిపై దౌర్జన్యం చేయరు. పరస్పరం వారు సమభావంతో కలసి మెలసి ఉంటారు. కాని మన పరిస్థితులను చూచుకున్నచో మద్యం సేవిస్తాము, చెడు పనులు చేస్తుంటాము, ఇచ్చిన మాటను నిలబెట్టుకోము. ఇతరులపై దౌర్జన్యం చేస్తాము. ఫలితముగా వారి పనులలో ఉత్సాహం, స్థిరత్వం కనిపిస్తుంది. మన పనులలో నిరుత్సాహం, చంచలత్వం కనబడుతుంది.

నిజానికి ఖైసర్ సిరియా నుండి మరొక చోటుకు వెళ్ళాలని సిద్దమైనాడు. కాని ప్రతి నగరం, ప్రతి జిల్లా నుండి క్రైస్తవ ప్రజలు ఎంతో ఆవేశంతో ఫిర్యాదులు చేయడానికి రాసాగారు. ఫలితముగా ఖైసర్‌కు చాలా పౌరుషం పొడుచుకొచ్చినది. ఎంతో ఉత్తేజంతో తన సామ్రాజ్యపు శక్తినంతటిని అరబ్‌కు పోటిగా ఖర్చు చేయాలని ప్రయత్నించాడు. ఈ క్రమంలోనే రోమ్, ఖస్తంతనియా, ఆర్మేనియా దీవుల ప్రజలకు ఒక నిర్ధేశిత తేదిన ఆయా ప్రాంతాల సైన్యాలు అంతాకియాకు చేరుకోవాలని ఆదేశాలు పంపించాడు. సాధ్యమైనంత మంది సైనికులను సాధ్యమైనంత త్వరగా పంపించాలని అన్ని జిల్లాల అధికారులకు కూడ ఆదేశాలు పంపించాడు. ఆ ఆదేశాలు చేరుకోవడమే ఆలస్యం సైనిక బలగాలు కెరటాల వలే ఎగిసిపడుతూ చేరుకోసాగాయి. అంతాకియాకు నలువైపుల కనుచూపు మెర వరకు సైనిక బలగాలే కనిపించసాగాయి. అసంఖ్యాకమైన సైనిక బలగాలు ఏకమయ్యాయి.

హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఏయే ఏయే ప్రాంతాలను జయించుకుంటు వచ్చారో ఆయా ప్రాంతాల ప్రజలు అక్కడి నాయకులు, అధికారుల న్యాయబద్ధత, ధర్మపాలనకు ఎంతగా ముగ్ధులైనారనగా, బాహ్యముగా వారు శత్రువు జాతికి చెందినవారే అయినను స్వయముగా వారు శత్రువుల సమాచారంను తెలుసుకొని రావడానికి గూడాచార కార్యకలాపాలను నిర్వహించేవారు. కావున వారి ద్వారానే హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు శత్రువుల విషయాలన్ని తెలిసిపోయాయి. కావున వారు సేనాధిపతులందరిని పిలిపించారు. ఆపై నిలబడి ఎంతో ప్రభావవంతముగా ఉపన్యసించారు. దాని సారంశమేమనగా, ముసల్మానులారా! అల్లాహ్ తాలా మిమ్ములను పదే పదే పరీక్షించు కుంటూ వచ్చాడు. మీరు ప్రతిసారి అతని పరీక్షలో విజయం సాధించారు. దాని ఫలితముగా అతడు మీకు ఎల్లప్పుడు విజయాన్ని, సహాయ సహకారాలను అందిస్తూ వచ్చాడు. ఎల్లప్పుడు విజేయులను చేశాడు. కాని నేడు మీ శత్రువులు ఈ భూమండలమే కపించునట్టి ఆయుధ సామాగ్రితో మీ ముందు మీకు పోటిగా నిలబడి యున్నారు. కావున ఇప్పుడు ఏమిచేయాలో చెప్పండి? అని అడిగారు. అందుకు అబూ సుఫ్యాన్ కుమారుడు మరియు అమీర్ ముఆవియా సోదరుడైన యజీద్ నిలబడి పిల్లలను, మహిళలను నగరంలోనే వదిలి మనం నగరం బయటికి వెళ్ళి శత్రువులతో పోరాడుదాం, అదే విధముగా ఖాలిద్ రజి మరియు అమర్ బిన్ ఆస్ రజిలకు మీరు దిమిష్కస్ మరియు ఫలస్తీన్‌ల నుండి వచ్చి మాకు సహాయాన్ని అందించండి అని లేఖలు రాసేద్దాం అని సలహా ఇచ్చాడు. ఇక్కడ పేర్కొన్న దానిని చూసినచో దిమిష్కస్‌యే ముందుగా జయించబడిందనే విషయం అర్థమవుతుంది. షురహబీల్ బిన్ హస్నా ఇలా తెలిపారు: ఈ సమయంలో ప్రతి ఒక్కరు స్వతంత్రముగా సలహాలు ఇవ్వాలి. యజీద్ ఇచ్చినటువంటి సలహా మంచి ఉద్దేశంతోనే ఇచ్చాడు. కాని నేను దానిని వ్యతిరేకిస్తున్నాను. అందుకు కారణం ఈ నగరవాసులందరు క్రైస్తవులు. కావున ఈర్ష్యతో వారు మన కుటుంబ సభ్యులను బంధించి ఖైసర్‌కు అప్పగించే అవకాశాలు ఉన్నాయి. వారే స్వయముగా మన వారికి వ్యతిరేకముగా నిలబడవచ్చును అని తెలిపారు. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అలాగైనచో అందుకు ప్రత్యమ్నయం మనం ఈ క్రైస్తవులను ఈ నగరం నుండి వెళ్ళగొడదాం. ఫలితముగా మన కుటుంబ సభ్యులు సురక్షితముగా ఉంటారు అని తమ అభిప్రాయాన్ని తెలిపారు. అప్పుడు షురహబీల్ మరల నిలబడి ఓ అమీర్! మీకు ఇందుకు ఎలాంటి అధికారం లేదు. వారు నగరంలో సురక్షితముగా ఉండవచ్చునని మనం ఈ నగర క్రైస్తవులకు అభయాన్ని ఇచ్చాము. అలాంటప్పుడు మరల మనమే ఎలా వాగ్ధాన భంగానికి పాల్పడుతాము?. మనం ఒప్పందం చేసుకున్నాము, మరల మనమే ఎలా ఆ ఒప్పందాన్ని రద్దు చేయగలము. ఎలా మనం వారిని నగరం నుండి వెళ్ళగొట్టగలము అని ప్రశ్నించారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి తమ తప్పును అంగీకరించారు. కాని చివరికి ఏమి చేయాలో ఆ చర్చలో కొల్కి రాలేదు. సాధారణ ప్రజలు హమస్‌లో ఉండి సహాయ సైన్యం వచ్చేంత వరకు ఎదురు చూద్ధాం అని సలహా ఇచ్చారు. అందుకు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి అంత సమయం మనకు ఎక్కడిది? అని సమాధానం ఇచ్చారు. చివరికి ఏకీభవించిన నిర్ణయమేమనగా, మనం హమస్‌ను వీడి దిమిష్కక్ వెళ్ళుదాము. అక్కడ ఖాలిద్ రజి ఉన్నాడు. పైగా ఆ ప్రాంతం అరబ్ సరిహద్దులు గల ప్రాంతం. ఈ నిర్ణయానికే అందరు కట్టుబడి ఉన్నారు. అప్పుడు హజ్రత్ అబూ ఉబైదహ్ రజి ఆర్థిక కోశాధికారి అయినటువంటి హబీబ్ బిన్ మసల్మాను పిలిచి క్రైస్తవుల నుండి తీసుకున్న జిజియా మరియు ఖరాజ్ ఇతర ఏ పన్నులను వసూలు

చేసిన వారికి ఆయా పన్నులను తిరిగి ఇచ్చివేయమని ఆదేశించారు. ప్రస్తుతం మన పరిస్థితి బాగాలేదు. మనం వారికి రక్షణ కల్పించలేము. ఈ పన్నులు వారి శ్రేయస్సు కోసం, వారిని రక్షించడం కోసం వసూలు చేసేవారము, కాని మనం ఆయా బాధ్యతలను నిర్వహించే స్థితిలో లేము. అందుకే వారి నుండి వసూలు చేసిన పన్నులను తిరిగి వారికి అప్పగించండి. ఆపై వారికి ఇలా తెలియజేయండి మాకు మీతో ఉన్న అనుబంధం ఇక ముందు కూడ కొనసాగుతుంది. కాని ఇప్పుడు ఉన్న టు వంటి పరిస్థితులలో మేము మీ మంచి చెడుల బాధ్యతలను చూడలేము కావున మీ మంచి చెడులు చూసినందుకు గాను వసూలు చేయబడిన నగదును తిరిగి ఇచ్చివేస్తున్నాము అని తెలిపారు.

కావున వసూలు చేయబడిన కొన్ని లక్షల రూపాయలను తిరిగి వారికి ఇచ్చివేయడం జరిగింది. క్రైస్తవులపై ఈచర్య ఎంతటి ప్రభావాన్ని చూపిందనగా, వారు ఏడుస్తూనే ఉండిపోయారు. ఆపై ఉద్వేగంతో ఇలా అనేవారు దేవుడు మిమ్ములను మరల మా ప్రాంతానికి తీసుకవచ్చును గాకా!. యూదులపై ఇంతకన్న ఎక్కువ ప్రభావాన్ని చూపింది. అందుకని వారు ఇలా అన్నారు. తౌరాత్ ప్రమాణం! మేము ప్రాణాలతో ఉన్నంత వరకు ఖైసర్ హమస్‌పై దాడి చేయలేడు. ఆ తరువాత వారు నగర ద్వారాలన్నియు మూసివేశారు. ప్రతి వీదిలో కాపాల దారులను కూర్చొబెట్టారు. అబూ ఉబైదహ్ రజి కేవలం హమస్ వారికే గాకుండా విజయం సాధించిన జిల్లాల వారందరికి అక్కడి పాలకులకు వారి వారి పన్నులను వారికి తిరిగి ఇచ్చివేయమని ఆదేశాలను పంపించారు. మొత్తానికి అబూ ఉబైదహ్ రజి దిమిష్కస్ వైపు బయలు దేరినారు. అక్కడి పరిస్థితులన్నింటిని హజ్రత్ ఉమర్ రజికు వ్రాసి పంపించారు.

రోమీలను చూసి ముసల్మానులు భయపడి హమస్ రాష్ట్రాన్ని వదిలి దిమిష్కస్ వైపు వస్తున్నారని తెలుసుకొని వారు రజి చాలా బాధపడ్డారు. కాని ఈ నిర్ణయం సాధారణ సైనికులది, మరియు సేనాధిపతులది, ఇతర అధికారులందరిది అని అందురు ముక్త కంఠంతో ఈ నిర్ణయాన్ని వెల్లడించారని తెలుసుకున్న తరువాత కొంత వేరకు శాంతించారు. ఆపై ఇలా అన్నారు. దేవుడు ఏదో ఆంతర్యమును దృష్టియందుంచుకొని ముసల్మానులందరిని ఈ నిర్ణయంపై ఏకం చేశాడు. ముందుగా హజ్రత్ ఉమర్ రజినుండి ఈ విషయంలో సలహా తీసుకోవడం జరిగింది. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఒకవేళ మీరు వారి సంరక్షణ బాధ్యతలను చూడలేక పోవుచున్నచో మీరు వారి నుండి సేకరించిన పన్నుల నగదును వారికి తిరిగి ఇచ్చివేయండి అని తెలిపినట్లు కూడ మనకు కొన్ని ఆధారాలు లభిస్తుంటాయి. హజ్రత్ ఉమర్ హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు ఒక లేఖ వ్రాసారు. అందులో నేను మీకు సహాయముగా సయీద్ బిన్ అమర్‌ను పంపిస్తున్నాను. కాని విజయం, ఓటమి అనేవి సైన్యపు తక్కువ సంఖ్య మరియు ఎక్కువ సంఖ్యపై ఆధారపడి ఉండవు అని వ్రాసారు. అబూ ఉబైదహ్ రజి దిమిష్కస్‌కు చేరుకున్న తరువాత సేనాధిపతులందరిని ఏకం చేశారు. వారితో చర్చలు జరిపారు. యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ , షురహబీల్ బిన్ హస్నా, ముఆజ్ బిన్ జబల్ వంటి వారు వేరు వేరు అభిప్రాయాలను వ్యక్త పరిచారు. ఆ సమయంలో అమర్ బిన్ఆస్ యొక్క రాయబారి ఒక లేఖను తీసుకొని వచ్చాడు. దాని సారంశమేమనగా, అర్దన్ జిల్లాలో తిరుగు బాటు ప్రారంభమైనది. రోమన్ సైనికుల రాకపోకల వలన ప్రజలలో ఆందోళన మెదలైనది. హమస్‌ను వీడి రావడం వీర రహిత చర్యగా మారింది. అందుకు సమాధానంగా అబూ ఉబైదహ్ రజి ఇలా వ్రాసారు. హమస్‌ను మేమే భయంతో వీడి రాలేదు. మా ఉద్దేశం ప్రకారం శత్రువులు సురక్షిత ప్రాంతాల నుండి బయటికి రావాలి. ఈ తరుణంలో నలువైపుల వ్యాపించి ఉన్నటు వంటి ఇస్లామీయ సైన్యం కూడ ఒక చోట ఏకం కావాలి. మీరు మీ స్థావరాన్ని వీడి ఎక్కడికి వెళ్ళకండి మేము వచ్చి మిమ్ములను కలుసుకుంటాము అని కూడ ఆ లేఖలో వ్రాసారు. రెండవ రోజు అబూ ఉబైదహ్ రజి దిమిష్కస్ నుండి బయలు దేరారు. ఉర్దన్ సరిహద్దులో ఉన్నటు వంటి యర్మూక్ జిల్లాకు చేరుకొని బస చేశారు. యర్మూక్ సిరియాకు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి నగరం. ఇక్కడి నుండి ఉర్దన్ నది ప్రవహిస్తుంది. అమర్ బిన్ ఆస్ కూడ ఇక్కడి వచ్చే వారిని కలిసారు. ఈ ప్రాంతం యుద్ధం కోసం ఎంతో అనువైనది. ఎందుకనగా అరబ్ సరిహద్దులు ఇతర ప్రాంతాల కంటే ఇక్కడికే చాలా దగ్గరిగా ఉన్నాయి. వెనక భాగంలో అరబ్ సరిహద్దుల వరకు ఖాళి మైదానం ఉన్నది. తద్వారా అవసరం ఉన్నప్పుడు కావలసినంతగా వెనుకకు జరుగువచ్చును.

హజ్రత్ ఉమర్ రజి సయీద్ బిన్ ఆమిర్ నాయకత్వంతో పంపిన సైన్యం ఇంకా చేరలేదు. మరోవైపు రోమన్ సైన్యంపు రాకనుగూర్చి, వారి ఆయుధ సామాగ్రిని గూర్చి తెలుసుకున్న ముసల్మానులు లోలోపల భయపడసాగారు. హజ్రత్ అబూ ఉబైదహ్ రజి రోమన్ సముద్ర మార్గం ద్వారా, రహదారుల ద్వార కెరటాల వలే ఎగిసిపడుతూ వస్తున్నారు, వారి సైన్యపు స్థితి ఎలా ఉన్నదనగా గతంలో ఎన్నడు బయటికి రాని పూజారులు, సన్యాసులు, ఇళ్ళకే పరిమితమైన వ్యక్తులు కూడ ఎంతో ఉత్సాహంతో వారి మార్గాల గుండా వచ్చే సైన్యంలో చేరిపోతున్నారు అనే సమాచారాన్ని హజ్రత్ ఉమర్ రజికు ఒక రాయబారి ద్వారా పంపించారు. ఈ లేఖ అందడంతోనే హజ్రత్ ఉమర్ రజి ముహాజిర్లను అన్సారులను ఏకం చేసి ఆ లేఖను చదివి వినిపించారు. అనుచరులందరు తమను తాము అదుపు చేసుకోలేక ఏడ్వసాగారు. ఎంతో ఉద్వేగంతో ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! దేవుని కోసం మాకు అనుమతినివ్వండి. మేము కూడ మా సోదరులతో కలసి పోరాడుతాము. దేవుడు అలా చేయకుండుగాకా! ఒకవేళ వారికి ఒక వెంట్రుక మందమైన ఏదైన నష్టం వాటిల్లినచో మేము ప్రాణాలతో జీవించడం అర్థరహితము. ముహాజిర్లు, అన్సార్ల ఉత్తేజం పెరుగుతూనే పోతుంది. ఈ క్రమంలోనే అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి ఇలా అన్నారు. ఓ అమీరుల్ మోమినీన్. మీరే స్వయముగా సైన్యానికి అధ్యక్షత వహించండి. మమ్ములను మీకు తోడుగా తీసుకవెళ్ళండి అని సలహా ఇచ్చారు. కాని ఇతర అనుచరులు ఈ సలహాను వ్యతిరేకించారు. అందుకు భిన్నముగా సహాయక సైన్యాన్ని పంపించాలని అభిప్రాయాన్ని వెల్లడించారు. శత్రువులు ఎక్కడి వరకు చేరుకున్నారు అని హజ్రత్ ఉమర్ రజి రాయబారిని అడిగి తెలుసుకున్నారు. అందుకు రాయబారికి యర్మూక్‌కు మూడు నాలుగు రోజుల దూరంలో ఉన్నారు అని తెలిపాడు. హజ్రత్ ఉమర్ రజి చాలా దిగ్భ్రాంతికి గురైనారు. ఎంతటి విచారకరం! ఇప్పుడు ఏమి చేయగలము?. ఇంత తక్కువ సమయంలో సహాయం ఎలా అందించగలము. ఆపై హజ్రత్ అబూ ఉబైదహ్ రజికు ఎంతో ప్రభావంతమైన లేఖను వ్రాసి పంపించారు. ఆపై నీవే స్వయముగా ఒక్కొక్క సైనిక వరుసలో నిలబడి ఈ లేఖను చదివి వినిపించుము అని ఆ రాయబారికి తెలిపారు. ఆపై ఉమర్ మీకు సలాంలు తెల్పుచున్నాడు అని తెల్పుము. ఇక ఆ లేఖ సారంశమేమనగా, ఓ ముసల్మానులారా! నిర్భయముగా పోరాడండి. మీ శత్రువులపై సింహాల వలే దాడులు చేయండి. ఖడ్గాల ద్వారా వారి తలలను నరికివేయండి. వారు మీ దృష్టిలో చీమల కంటే తక్కువ స్థాయిని కల్గియున్నవారు. వారి సంఖ్యా బలం మిమ్ములను భయపెట్టకూడదు. ఇప్పటి వరకు మీకు సహాయంగా మీ సోదరులు చేరుకోలేదని మీరు చింతించకండి అని తెలిపారు. ఇక్కడ జరిగిన అద్భుతమేమనగా, ఏ రోజైతే ఆ రాయబారి హజ్రత్ అబూ ఉబైదహ్ రజి సైన్యం వద్దకు చేరుకున్నాడో ఆ రోజే సయీద్ బిన్ ఆమీర్ రజి కూడ తన వెయ్యి మంది సైన్యంతో దిమిష్కస్‌కు చేరుకున్నారు. ముసల్మానులకు చాలా ధైర్యం వచ్చింది. ఫలితముగా ముసల్మానులు చాలా ఓర్పుతో నిలకడగా యుద్ధ సన్నాహాలు ప్రారంభించారు.

పేరుగాంచిన అనుచరులు ముఆజ్ బిన్ జబల్ రజిను నవయువకుల సైన్యానికి సేనాధిపతిగా నియమించారు. ఖుబాస్ బిన్ అషీమ్‌ను యవ్వనం దాటుచున్న సైన్యానికి సేనాధిపతిగా నియమించారు. హాషీం బిన్ ఉత్బా రజిను పాదచార సైనికుకు సేనాధిపతిగా నియమించారు. మొత్తానికి వారు తమ సైన్యాన్ని నాలుగు భాగాలలో విభజించారు. ఒక భాగానికి తామే బాధ్యత వహించారు. మిగిలిన మూడు భాగాలకు ఖైస్ బిన్ హుబైరహ్, మైసరత్ బిన్ మస్రూఖ్, అమర్ బిన్ తుఫైల్‌ను అధికారులుగా నియమించారు. వీరు ముగ్గురు అరబ్‌లోనే చాలా ధైర్యవంతులుగా ఎన్నుకోబడ్డారు. అనగా చాలా ధైర్యవంతులుగా ప్రాచుర్యం గలవారు. అందుకే వీరిని ఫారిసుల్ అరబ్ అని పిలుచుకునేవారు. రోమీలు కూడ చాలా అధునాతమైన ఆయుధాలతో యుద్ధానికి వచ్చారు. 2 లక్షలకు పైబడిన సైన్యాన్ని 24 పటాలములో విభజించుకున్నారు. వారి ముందు వారి ధార్మిక పండితులు చేతులలో సిలువలను పట్టుకొని సైన్యాన్ని రెచ్చగొట్టుచున్నారు.

సైన్యాలు ఎదురెదురుగా నిలిచాయి. ( క్రైస్తవుల ధార్మిక పండితులను బత్రీక్ అని పిలుస్తుంటారు. కావున) ఒక బత్రీక్ సైన్యంలో నుండి ముందుకు వచ్చి నేను ఒంటరిగా పోరాడాలని భావిస్తున్నాను అని అన్నాడు. అందుకు వెంటనే మైసరత్ బిన్ మస్రూఖ్ తన గుర్రాన్ని ముందుకు తీసుక వెళ్ళారు. కాని ఖాలిద్ రజి వారిని అడ్డుకొని శారీరక పరంగా బలిష్టముగా ఉన్నటు వంటి ఖైస్ బిన్ హుబైరహ్ వైపు చూడగానే వారు పద్యంను చదువుతూ ఒక్కసారిగా ఎంతో వేగంగా బత్రీక్ తన ఆయుధాన్ని చేతపట్టుకునేలోగానే మెరుపు దాడి చేశాడు. ఖడ్గం తలపై పడింది, వెగంగా తలను చీల్చుకుంటూ మెడ వరకు చేరుకున్నది. ఫలితముగా బత్రీక్ నిర్జీవముగా గుర్రంపై నుండి క్రిందపడిపోయాడు. వెంటనే ముసల్మానులు అల్లాహ్ అక్బర్ అనే నినాదంను పెద్ద గళంతో నినాదించారు. సూచికం శుభముగానే ఉన్నదని ఖాలిద్ రజి భావించారు. ఇక దేవుడు కోరుకున్నచో విజయం మనదే అని ముసల్మానులతో అన్నారు. క్రైస్తవులు ఖాలిద్ సైన్యాన్ని ఎదుర్కోవడానికి వేరు వేరు సైన్యాలను ఏర్పాటు చేశారు. కాని అందరు ఓడిపోయారు. చివరికి ఆ రోజు క్రైస్తవుల పరిస్థితి యుద్ధాన్ని వాయిదా వేసే స్థితికి చేరుకున్నది. తాము ఓడిపోతున్నామని గుర్తించిన రోమన్ సైన్యాధ్యక్షుడైన బాహాన్ రాత్రి వేళ వారి సేనాధిపతులను ఏకం చేశాడు. ఆపై ఇలా అన్నాడు. అరబ్‌లకు సిరియా దేశ సంపదపై అమితాసక్తి పెరిగిపోయింది. కావున వారితో యుద్ధం చేయడానికి బదులు వారికి ధన ధన్యాగారాల ఆశను చూపి వారిని ఇక్కడి నుండి పంపించేయాలని అందరు ఏకాభిప్రాయినికి వచ్చారు. రెండవ రోజు అబూ ఉబైదహ్ రజి వద్దకు రాయబారిని పంపి, ఒప్పంద విషయంలో చర్చించుకోవడానికి మా వద్దకు మీలో గౌరవనీయులైన వ్యక్తిని రాయబారిగా పంపించగలరని సందేశాన్ని ఇచ్చారు. అబూ ఉబైదహ్ రజి ఖాలిద్ రజిను ఇందుకోసం ఎన్నుకున్నారు. రాయబారాన్ని తీసుకొని వచ్చిన వ్యక్తి పేరు జారిజ్. ఉర్దూ రచయితలు అతనని పేరును జారిజ్ అని వ్రాసారు. కాని అరబ్ రచయితలు మాత్రం వారి పేరును జర్జత్ అని పేర్కొన్నారు. అరబ్ వారికి ఈ విషయాన్ని తెల్పుచున్నాను. మొత్తానికి అతడు సాయంత్రం వేళ చేరుకున్నాడు. కొద్ది సేపటి తరువాతే మఘ్‌రిబ్ నమాజ్ సమయమైనది. ముసల్మానులు ఎంతో ఉత్సాహంతో తక్బీర్‌లు పలుకుతూ నమాజ్ కోసం నిలబడ్డారు. వారు భక్తిలోలీనమై, నిర్మలమైన మనస్సుతో, గౌరవముగా, మర్యాదపూర్వకముగా, శ్రద్ధతో నమాజ్‌ను సల్పినారు. ఆ దృశ్యాన్ని రాయబారి ఎంతో ఆశ్చర్యంతో, విచిత్రముగా చూశాడు. నమాజ్ పూర్తి కాగానే, అతడు అబూ ఉబైదహ్ రజిను కొన్ని ప్రశ్నలు అడిగాడు. ఆ ప్రశ్నలలో ఒక ప్రశ్న ఏసు క్రీస్తు గురించి మీరు ఎలాంటి అభిప్రాయాన్ని కల్గియున్నారు? అనేది కూడ గలదు. అబూ ఉబైదహ్ రజి అందుకు సమాధానంగా పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులను చదివి వినిపించారు.

ఇన్న మసల ఈసా ఇందల్లాహి కమసలి ఆదమ ఖలఖహు మిన్ తురాబిన్ సుమ్మ ఖాల కున్ ఫయకూన్. (ఆలే ఇమ్రాన్:60) యా అహ్‌లల్ కితాబి లా తఘ్‌లూ ఫి






దీనికుం వలా తఖూలూ అలల్లాహి ఇల్లల్ హఖ్ఖ ఇన్నమల్ మసీహు ఇసబ్న మరియమ రసూలుల్లాహి వ కలిమతుహూ అల్ ఖాహా ఇలా మరియమ వ రూహూన్ మిన్‌హు ఫా ఆమినూ బిల్లాహి వ రుసులిహి వలా తఖూలు సలాసతున్ ఇంతహూ ఖైరుల్లకుం ఇన్నమల్లాహు ఇలహున్ వాహిదున్ సుబ్‌హానహు అన్ యకూన లహు వలదున్ లహు మాఫి స్సమావాతి వల్ అర్జి వ కఫా బిల్లాహి వకీలా. లన్ యస్తన్‌కిఫ మసీహు అన్ యకూన అబ్‌దన్ లిల్లాహి వలల్ మలాఇకతుల్ ముఖర్రబూన్. (నిసా :172-173).

అర్థం: ఈసాను గూర్చి గుర్తుంచుకొనుము. దేవుని దృష్టిలో ఈసా నిశ్చయముగా ఆదమ్‌ను పోలియున్నాడు. అతనిని అనగా ఆదమ్‌ను పొడి మట్టితో తయారు చేశాడు. ఆ తరువాత అతనిని గూర్చి నీవు ఉనికిలోకి రమ్మని ఆదేశించగా ఆదమ్ ఉనికిలోకి వచ్చాడు. ఓ గ్రంథమును పొందిన జాతులారా! మీరు మీ ధర్మము విషయంలో లోపకారి తనంను చూపకండి. అల్లాహ్ విషయంలో సత్యమును గాకుండా మరే విధమైన వాక్యములు పలుకకండి. మసీహ్ ఇబ్నే మరియం అల్లాహ్ యొక్క ఒక సందేశహరులు. దేవుని ఒక సంకేతం. మరియంపై అతడు అవతరింపజేశాడు. దేవుని వైపు నుండి ఒక కరుణా నిదర్శనం. కావున మీరు అల్లాహ్ మరియు అతని సందేశహరులందరిని విశ్వసించుము. ముగ్గురు దేవుళ్ళు అని పిలువకుము. ఇలాంటి వాటినుండి వైదొల్గుము. ఇది మీకు శ్రేయస్కరం. అల్లాహ్ ఒక్కడే ఆరాధ్యదైవం. అతనికి సంతానం ఉన్నదనే విషయంలో అతడు పవిత్రుడు. భూమ్యాకాశాలలో ఉన్నదంతయు అతడిదే. దేవుడు సంరక్షణగా ఉన్నంత కాలం మరొకరి రక్షణ అవసరం లేదు. తాను ఒక దైవ దాసుడను అనే విషయాన్ని వ్యక్త పర్చుటకు మసీహ్ ఎన్నడు సిగ్గుపడడు. అతనికి తోడుగా ఉన్న దేవదూతలు కూడ తలవంపుగా భావించవు.

మొత్తానికి అనువాదం చేయువారు ఈ సూక్తులకు ఈ విధమైన అనువాదంను చేశారు. జారిజ్ అనే రాయబారి నిరభ్యంతరముగా ఏసుకు ఉన్న ప్రత్యేకతలు ఇవే అని, మీ దైవ ప్రవక్త సత్యవంతులని నేను సాక్ష్యమిస్తున్నాని అందరికి వినపడేలా సాక్ష్యాన్నిచ్చాడు.

ఆ తరువాత అతడు కల్మే తోహీద్ పఠించాడు. ఆపై ఇస్లాంను స్వీకరించాడు. ఆ స్థితిలో వారు తన జాతి వద్దకు వెళ్ళుటకు నిరాకరించారు. కాని రోమన్‌లు ఎక్కడ మోసపూరిత చర్యగా భావిస్తారో అనే భయంతో అబూ ఉబైదహ్ రజి వారిని తిరిగి పంపుటకు ఒత్తిడి చేశారు. ఆపై ఇలా అన్నారు. రేపు మా రాయాబారి మీ వద్దకు వస్తాడు. రేపు నీవు అతనితో కలిసి రమ్ము, కాని ఇప్పుడు మాత్రం తిరిగి వెళ్ళుము అని సూచించారు. రెండవ రోజు హజ్రత్ ఖాలిద్ రజి రోమన్‌ల వద్దకు రాయబారిగా వెళ్ళారు. అప్పుడు రోమన్ సైనికులు తమ వైభవాన్ని చూపించడానికి ముందు నుండే తహతహలాడుచూ ఎదురు చూడసాగారు. మార్గంలో చాలా దూరం వరకు ఇరువైపుల సైన్యపు దళాలు నిలబడి ఉన్నాయి. తల నుండి కాళ్ళ వరకు లోహపు కవచాలను ధరించి ఉన్నారు. కాని ఖాలిద్ రజి వారిని పట్టించుకోలేదు. అయిష్టముగానే వారిని చూస్తూ సింహం గొర్రెల మందను చీల్చుకుంటూ ముందుకు వెళ్ళునట్లుగా వారి మధ్యలో నుండి ముందుకు నడవసాగారు.

బాహాన్ స్థావరానికి చేరుకోగా, ఎంతో గొప్పగా స్వాగతించారు. ఆపై వారిని తమకు సమానమైన స్థానంలో కూర్చొబెట్టుకున్నారు. అనువాదకుల ద్వారా సంభాషణలు కొనసాగాయి. బాహాన్ తనను గూర్చి పరిచయం చేసుకున్న తరువాత లెక్చర్ విధానంలో ప్రసంగం ప్రారంభించాడు. హజ్రత్ ఈసాను పొగిడిన తరువాత ఖైసర్ పేరును ప్రస్తావించాడు. ఆపై ఎంతో గర్వముగా మా చక్రవర్తి చక్రవర్తులకే చక్రాధిపతి అని కొనియాడాడు. అనువాదికుడు ఇంకా పూర్తిగా అనువాదం చేయకముందే ఖాలిద్ రజి బాహాన్‌ను అడ్డుకొని ఇలా అన్నారు. మీ చక్రవర్తి బహుశా అలాగే ఉండవచ్చును. కాని మేము ఎవరినైతే మా నాయకుడిగా భావిస్తున్నామో అతనికి ఒకవేళ ఒక్క క్షణమైన తాను చక్రవర్తిని అనే ఆలోచనల వచ్చినచో వెంటనే మేము అతనిని నాయకత్వం నుండి తొలిగిస్తాము అని అన్నారు.

ఆ తరువాత బాహాన్ మరల తన ప్రసంగాన్ని కొనసాగించాడు. తన సిరి సంపదలను గూర్చి గర్వముగా చెబుతూ ఇలా అన్నాడు. మీ జాతికి చెందిన ఎందరో అరబ్‌లు మా దేశంలో స్థిరపడ్డారు. మేము వారితో ఎల్లప్పుడు మిత్ర భావంతోనే వ్యవహరించాము. మా ఈ ఉపకారాలను చూసి అరబ్ ప్రజలందరు కృతజ్ఞత భావంతో ఉంటారని మేము భావించాము. కాని మా భావాలకు భిన్నముగా మీరు మా రాజ్యంపైనే దండెత్తి వచ్చారు, పైగా మా రాజ్యం నుండి మమ్ములనే వెళ్ళగొట్టాలని చూస్తున్నారు. ఎన్నో జాతుల వారు ఇలాంటి ప్రయత్నాలు ఎన్నో సార్లు చేశారు .కాని వారి ప్రయత్నాలు ఎన్నడు ఫలించలేదు. ఇప్పుడు మీరు లేచి వస్తున్నారు. వాస్తవానికి ఈ ప్రపంచంలోనే మీ అంతటి మూర్ఖపు జాతి మరొకటి లేదు. జంతువుల జీవనాన్ని జీవిస్తున్నారు, ఎలాంటి ఆధారం, సంపాధన లేదు. అందుకే మీరు మాపై దండయాత్ర చేయడానికి వచ్చారు. అయినా కూడ మేము మిమ్ములను క్షమిస్తూ వచ్చాము. అంతేగాకా ఒకవేళ మీరు ఇక్కడి నుండి తిరిగి వెళ్ళిపోయినచో మేము మీ ప్రతి సేనాధిపతికి 10వేల దీనారులను, అధికారులకు 1000 దీనారులను, సామాన్య సైనికులకు 100 దీనారులను బహుమానంగా ఇస్తాము అని తెలిపాడు. నిజానికి చూసినచో వారే ముసల్మానులను నామరూపాలు లేకుండా చేయడం కోసం ముసల్మానులతో యుద్ధం చేయుటకు ఎక్కువ సంఖ్యలో సైన్యాన్ని ప్రోగు చేసుకొని పెట్టుకున్నారు. అయినా కూడ యుద్ధాన్ని గెలవడం కష్టమని తెలియగానే లాంటి దురాశ పూరిత చర్యలకు పాల్పడ్డారు. మొత్తానికి బాహాన్ తన ఉపన్యాసాన్ని ముగించగానే హజ్రత్ ఖాలిద్ రజి లేచి నిలబడ్డారు. ఆపై దైవ స్మరణ, ప్రశంసల ప్రస్తావనల తరువాత ఇలా అన్నారు. మీరు సంపన్నులు కావచ్చును, మీరు రాజ్యాధికారులు కావచ్చును ఇందులో ఎలాంటి సందేహం లేదు. పైగా మీరు మీ పొరుగు అరబ్ దేశస్తులతో వ్యవహరించిన వ్యవహారం కూడ మాకు బాగుగా తెలుసును. కాని ఇది మీరు మాపై చూపిన ఉపకారం మాత్రం కాదు. మీరు మీ మతాన్ని వ్యాపింప జేసుకోవడం కోసం చేసిన ఒక ప్రయత్న రూపం. దాని ఫలితముగానే అనేక మంది అరబ్‌లు క్రైస్తవ ధర్మాన్ని స్వీకరించారు. వారే ఈ రోజు మీ వైపు నుండి మాతో పోరాడుటకు ముందుకు వస్తున్నారు. మేము నిరుపేదలము, నిస్సహాయులము, నిరాశ్రయులము ఇది నిజమే. మాలో మూర్ఖత్వము, దుష్టత్వములు ఎంతగా ఉండేవనగా, మాలో బలవంతులు బలహీనులపై దౌర్జన్యం చేసేవారు, తెగలవారు పరస్పరం పోరాడుకునేవారు. తమను తాము నాశనం చేసుకునేవారు. కాని అల్లాహ్ తాలా మాపై దయ చూపాడు. ఒక దైవ ప్రవక్తను మాలో అవతరింపజేశాడు. ఆ అవతారపురుషుడు స్వయముగా మా జాతికి చెందినవారే. మాలో అందరి కంటే ఎక్కువ ఉన్నతమైన, సుసంపన్నమైన, పవిత్రతకు ప్రతీకైన కుటుంబానికి చెందినవారు. వారే మాకు దైవ ఏకత్వంను గూర్చి నేర్పించారు. దేవునికి ఎవరు సమానులు లేరని, అతనికి భార్య పిల్లలు ఎవరు ఉండరని, అతడు ఒక్కడే అని నేర్పించారు. పైగా వారు మాకు ఈ బోధనలన్నింటిని ప్రపంచములో వ్యాపింపజేయాలని ఆదేశించారు. ఎవరైతే ఈ బోధనలను స్వీకరిస్తారో వారు ముసల్మానులని, మా సోదరులని తెలిపారు. ఎవరైతే వీటిని స్వీకరించకుండా కేవలం జిజియాను చెల్లించుటకు సిద్ధముగా ఉంటారో మేము వారికి రక్షణ కల్పిస్తాము, ఎవరైతే ఈ రెండిటిని తిరస్కరిస్తారో వారితో మేము యుద్ధం చేస్తాము. వారు స్వీకరించకుండా పోరాడుటకు సిద్ధముగా ఉన్నచో మేము కూడ వారితో యుద్ధం చేయుటకు సిద్ధముగానే ఉంటాము అని తెలిపారు. బాహాన్ జిజియా పేరు వినగానే ఒక పెద్ద శ్వాసను తీసుకున్నాడు. ఆపై తన సైన్యాన్ని చూపిస్తూ వీరు చచ్చిన కూడ జిజియా చెల్లించరు. మేమే జిజియాను తీసుకుంటాము కాని చెల్లించము అని అన్నాడు. మొత్తానికి ఏ విషయంలో కూడ సంధి కుదరలేదు. ఖాలిద్ రజి అక్కడి నుండి తిరిగి వచ్చారు. కావున చివరి యుద్ధానికి తయారి మొదలైంది. ఆ తరువాత రోమన్‌లు ఎన్నడు కూడ నిలబెట్టుకోలేక పోయారు. హజ్రత్ ఖాలిద్ రజి అక్కడి నుండి వచ్చిన తరువాత బాహాన్ మరల తన సేనాధిపతులను ఏకం చేసి మీరు అరబ్‌ల వాగ్దానంను విన్నారా?. మీరు వారి ప్రజలుగా మారనంత వరకు ఈ దాడుల నుండి మీరు సురక్షితముగా ఉండలేరటా!. మీకు వారి బానిసత్వం ఇష్టమేనా? అని అడుగగా, వారందరు ముక్త కంఠంతో చావడానికైన సిద్ధమే గాని, మేము ఈ అవమానాన్ని భరించలేము అని సమాధానం ఇచ్చారు.

ఉదయం కాగానే రోమన్ సైన్యం ఎంతో ఉత్సాహంతో ఆయుధాలతో యుద్ధానికి వచ్చారు. వారిని చూసి ముసల్మానులు కూడ ఆశ్చర్యపోయారు. హజ్రత్ ఖాలిద్ రజి వారిని చూసి అరబ్ విధానానికి భిన్నముగా నూతన ఒరవడిలో సైన్యాన్ని క్రమబద్ధీకరించారు. హజ్రత్ ఖాలిద్ రజి రోమన్‌ల ఉత్సాహాన్ని, వారి ఆయుధాలను చూసి సాధారణ విధానంలో గాకుండా నూతన విధానంలో సైన్యాన్ని క్రమబద్ధీకరించారు. ముందు ఉన్నటు వంటి సైన్యాన్ని వెనుకకు పంపించారు. 30 నుండి 35 వేల మంది ఉన్నటు వంటి సైన్యాన్ని 36 భాగాలలో విభజించారు. ముందు వెనక ఎంతో దూరదృష్టితో సైన్యాన్ని క్రమబద్ధీకరించారు. మధ్య స్థానంను అబూ ఉబైదహ్ రజికు ఇచ్చారు. నవయువకుల సైన్యంపై అమర్ బిన్ ఆస్ మరియు షురహబీల్‌ను నియమించారు. మధ్య వయస్సుగల సైన్యం యజీద్ బిన్ అబూ సుఫ్యాన్ నాయకత్వంలో ఉన్నారు. వీరు గాకుండా ప్రతి పటాలానికి ఒక్కొక్క సేనాధిపతిని నియమించారు. ధైర్యవంతులను, యుద్ధ నైపుణ్యతలను, చాతుర్యములు తెలిసిన వారిని కూడ ఎన్నుకొని నియమించారు. తమ వాక్కు చాతుర్యంతో ప్రజలను ఉత్తేజపర్చుటకు ఎంతో గొప్పగొప్ప ప్రసంగీకులను సైనికుల కొరకు నియమించారు. వారు ఉత్తేజభరిత ప్రసంగాలతో సైన్యాన్ని ఉత్సాహవంతులను చేశారు. వారిలో అబూ సుఫ్యాన్ కూడ ఉన్నారు. వారు సైనికుల ముందు ఈ పదాలను ఉచ్చరిస్తూ అటు ఇటు తిరుగుచుండేవారు. అల్లాహ్ అల్లాహ్ మీరు అరబ్ రక్షకులు, ఇస్లాంకు సహాయకులు. వారు రోమన్‌ను కాపాడే వారు అన్యారుధులకు సహాయకులు. ఓ అల్లాహ్ ! ఇవి నీ ప్రత్యేక రోజులు. ఓ అల్లాహ్! నీ దాసులపై నీ సహాయాన్ని అవతరింప జేయుము. అమర్ బిన్ ఆస్ ఇలా ఉచ్చరిస్తూ అటు ఇటు తిరిగేవారు. ఓ ప్రజలారా! మీ చూపులను క్రిందికి వాల్చుము. మోకళ్ళపై కూర్చొనుము. మీ బర్ఛీలను గట్టిగా పట్టుకొనుము. మీ మీ చోటులో మీ మీ వరుసలో నిలకడగా ఉండుము. మీ శత్రువులు మీపై దాడి చేయుటకు వచ్చినచో ముందుగా వారికి అవకాశంను ఇవ్వుము. వారు మీ బర్ఛీల మొన వరకు చేరుకున్నచో సింహం వలే వారిపై దాడులు చేయండి. నిజాయితిని ఇష్టపడే దేవుని ప్రమాణం! అతడు అందుకు పుణ్యఫలమును అందిస్తాడు, అబద్ధాన్ని అయిష్టపడుతాడు. అందుకు శిక్షిస్తాడు, ఉపకారానికి పరోపకారం చేస్తాడు. నిశ్చయముగా నాకు తెలిసిన విషయమేమనగా, ముసల్మానులు ఒక నగరం తరువాత మరొక నగరాన్ని, ఒక ప్రాంతం తరువాత మరొక ప్రాంతాన్ని జయిస్తు వస్తున్నారు. అదే విధముగా ఈ రాజ్యంపై కూడ విజయాన్ని సాధిస్తారు. కావున శత్రువుల ఐక్యత, వారి సంఖ్యను చూసి మీరు భయపడ కూడదు. ఒకవేళ మీరు నిలకడగా యుద్ధం చేసినచో శత్రువులు కూడ హుజల్ అనే ఒక పక్షి మరియు దాని పిల్లలు భయంతో చెల్లా చెదురైపోయినట్లుగానే వారు కూడ చెల్లా చెదురైపోతారు.

ముసల్మానులు సంఖ్యా పరముగా తక్కువగా ఉన్నప్పటికి అనగా 30 నుండి 35 వేల మంది సైన్యమే అయినప్పటికి అరబ్ మొత్తం మీద ఎన్నుకోబడిన సైన్యం. వారిలో

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసించుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
| --- | --- |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ప్రత్యేకించి రసూలులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం శుభప్రదమైన ముఖమును వీక్షించినవారు 1000 మంది ఉన్నారు. రసూలులుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంను పొందిన వారు 100 మంది ఉన్నారు. అరబ్‌కు చెందిన ప్రముఖ తెగలలో కేవలం అజ్‌ద్ తెగకు చెందినవారే సుమారుగా 10వేల మంది ఉన్నారు. హిమ్‌యర్ తెగకు చెందిన వారు కూడ అధిక సంఖ్యలోనే ఉన్నారు. హమ్‌దాన్, ఖౌలాన్, లహమ్, జుజామ్ తెగలకు చెందిన ప్రముఖ వీరులు కూడ ఉన్నారు. ఈ యుద్ధానికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటనగా, ఈ యుద్ధంలో మహిళలు కూడ పాల్గొన్నారు. వారు కూడ ఎంతో విరోచితముగా పోరాడినారు. అమీరే ముఆవియా తల్లి, అబూసుఫ్యాన్ భార్య తరువాత కాలంలో ఇస్లాంను స్వీకరించిన హిందా కూడ పోరాడుతూ ముందుకు వెళ్ళుచూ అవిశ్వాసులను మీ ఖడ్గాలతో ముక్కలు ముక్కలు చేయండి అని గట్టిగా అరుస్తూండేవారు. అదే విధముగా అబూ సుఫ్యాన్ కుమార్తే, అమీరే మూఆవియా సోదరి జువేరియా కూడ ఒక బృందాన్ని తీసుకొని తన భర్తతో పాటు రోమన్ సైన్యంతో యుద్ధం చేశారు. అట్టి విరోచితమైన యుద్ధంలో వీరనారీమణిగా వీరత్వంను పొందారు. ఎంతో మధుర స్వరం ఉన్నటు వంటి మిఖ్దాద్ సైన్యం ముందు జిహాద్‌ను గూర్చి ప్రోత్సహించబడిన అన్‌ఫాల్ సూక్తులను పారయణం చేస్తూ అటు ఇటూ తిరుగుచుండేవారు.

మరోవైపు రోమన్ సైన్యపు అత్యుత్సాహంను ప్రదర్శిస్తూ 30వేల మంది సైనికులు వెనుకడుగు వేయకూడదని తమ కాళ్ళకు గొలుసులను కట్టుకున్నారు. ఒకరు మరొకరితో బంధించుకున్నారు.

యుద్ధమును రోములు మొదలు పెట్టారు. రెండు లక్షల గుంపు మిడతల వలె మూకుమ్మడిగా ముందుకు కదిలింది. వేలాది బిషప్లు, పాద్రీలు చేతులలో శిలువలు పట్టుకొని ముందుకు కదిలారు. హజ్రత్ ఈసా జై అని నినదించేవారు. ఈ దృష్యాన్ని చూసి అల్లాహు అక్బర్ క్రైస్తవులు ఎంత పెద్ద సైన్యమో అని ఒక వ్యక్తి నోట అనుకోకుండా వెలువడెను. హజ్రత్ ఖాలిద్ రజి ఉద్రేకముతో ఇట్లనిరి. మౌనముగా వుండుము. అల్లాహ్ ప్రమాణముగా నా అశ్వము ఆరోగ్యముగా వున్నచో క్రైస్తవులు ఇంకా రెట్టింపు సైన్యము పెంచుకున్నను బాగుండునని నేను అనేవాడిని. సారాంశమేమనగా క్రైస్తవులు చాలా ఉత్సాహముగా తీవ్రమైన దాడి చేశారు. బాణముల వర్షము కురిపించారు. ముస్లిములు చాలా సమయము వరకు స్థిరంగా నిలబడ్డారు. కాని దాడి తీవ్రత అధికంగా వున్నందున ముస్లిములు సైన్యాధ్యక్షుని కుడి వైపు వున్న సైనిక వరుసలు తెగిపోయి సైన్యము నుండి విడిపోయారు. తద్వారా చిల్లర వందరగా వెనుకకు జరగవలసి వచ్చెను. ఓటమికి గురైన వారు వెనుకకు జరుగుతు జరుగుతు స్త్రీల గుడారాల వరకు చేరుకున్నారు. ముస్లిముల ఈ స్థితిని చూసి స్త్రీలకు చాలా కోపము వచ్చింది. గుడారపు కట్టెలను తీసుకొని వారిట్లన్నారు. ఓ అభాగ్యులారా! ఇటువచ్చినచో కట్టెలతో మీ ముఖాలను పగులగొట్టెదము. అబూసుఫ్యాన్ భార్య హింద్ కట్టె తీసుకొని ముందుకు వచ్చెను. ఇతర స్త్రీలు కూడ వారిని అనుసరిస్తు వచ్చారు. అబూసుఫ్యాన్‌ను పారిపోతూ చూసిన హింద్ వారి అశ్వపు ముఖముపై కొడుతు ఇట్లనెను. ఎటు వెళ్లుతున్నావు. తిరిగి మరల రణరంగమునకు వెళ్లు. మరో కథనము ప్రకారము ఇట్లు జరిగినది. హింద్ కట్టె పట్టుకొని అబూసుఫ్యాన్ వైపు దూకి ఇట్లనెను. అల్లాహ్ ప్రమాణముగా నువ్వు సత్య ధర్మమును వ్యతిరేకించుటలో, నిజమైన ప్రవక్తను తిరస్కరించుటలో చాలా దృఢంగా వుంటివి. నేడు అవకాశము వచ్చినది. రణరంగములో సత్య ధర్మపు ఔన్యత్యము, దైవ ప్రవక్త సల్లం ప్రీతి కొరకు ప్రాణ త్యాగము చేసి దేవుని దృష్టిలో సఫలమగుము. అబూసుఫ్యాన్‌కు ఎంతో స్వాభిమానము కలిగెను. కావున చేతిలో ఖడ్గము పట్టుకొని వెనుకకు తిరిగి మిడతల వలె వున్న శత్రువుల సైన్యములో దూకిరి. ఖౌల నామము గల వీరవనిత అయిన ముస్లిం మహిళ ఈ క్రింది పద్యము చదువుతు ప్రజలను ఉత్తేజపరుస్తుండిరి.

యా హారిబన్ అన్ నిస్వతిన్ తఖియ్యాతి
ఫ అన్ ఖలీలిన్ మా తరా సబియ్యాతి
వలా హజియ్యాతిన్ వలా రజియ్యాతి

అనగా ధర్మబద్ధులైన స్త్రీల నుండి పారిపోతున్న ప్రజలారా! మీరు ఆ స్త్రీలను త్వరలోనే ఖైదీలుగా చూచెదరు. వారు ఉన్నత స్థానములో వుండరు వారిని ఎవరు ఇష్టపడరు. ఈ పరిస్థితిని చూసి కుడివైపు వరుసలలోని ఒక భాగమునకు సైనికాధికారి అయిన మఆజ్ బిన్ జబల్ అశ్వము నుండి క్రిందికి దూకి ఇట్లనిరి. నేను క్రింద నిలబడే యుద్ధము చేయుదును. కాని ఎవరైనా వీరుడు ఈ అశ్వము హక్కు చెల్లించగలిగినచో దీనిని అతనికి సమర్పించెదను. వారి కుమారుడు ఇట్లనెను. ఈ హక్కును నేను చెల్లిస్తాను. ఎందుకనగా నేను స్వారిపై నుండి మంచిగా యుద్ధము చేయగలను. ఇలా తండ్రి, కుమారులు ఇద్దరు సైన్యములో దూకి, ఎంత సాహసముతో యుద్ధము చేసినారనగా ముస్లిములు మరల నిలదొక్కుకొనిరి. అదే సమయములో జుబైదహ్ తెగకు చెందిన నాయకుడు హజ్జాజ్ ఐదు వందల మందిని తీసుకొని ముందుకు వచ్చి ముస్లిములను వెంబడిస్తున్న క్రైస్తవులను అడ్డుకొనిరి. కుడి వైపు వరుసలలో అజ్‌ద్ తెగవారు మొదటి నుండే నిలకడగా వుండిరి.క్రైస్తవుల యుద్ధ శక్తిని మొత్తం వారిపైనే ఉపయోగించిరి. కాని వారు స్థిరత్వముతో నిలబడిరి. యుద్ధము ఎంత భీకరంగా వుండెననగా సైనికుల తలలు, చేతులు తెగి క్రింద పడుతుండెను. కాని వారి స్థిరత్వములో మాత్రం ఎలాంటి తగ్గుదల రాలేదు. ఈ తెగ నాయకులైన అమర్ బిన్ తుఫైల్ ఖడ్గముతో దాడి చేస్తూ ఇట్లు ఉత్తేజ పరిచేవారు. ఓ జ్దీయులారా! మీ వలన నేడు ముస్లిములు అపనిందకు గురికాకుండా చూడండి. వారి చేత పెద్ద పెద్ద తొమ్మండుగురు వీరులు హతమైరి. తుదకు వారు కూడ అమరులైరి.

| హదీస్ వాఖ్యములు | “ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను” (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

హజ్రత్ ఖాలిద్ తమ సైన్యమును వెనుక వుంచిరి. వారు అకస్మాత్తుగా మైదానములో దూకుతు గట్టిగా దాడి చేసిరి. తద్వారా రోముల వరుసలు తలక్రిందులయ్యెను. అబూజహల్ కుమారుడైన ఇక్రమ అశ్వమును ముందుకు నడిపించి ఇట్లనిరి. ఓ క్రైస్తవులారా! ఒకప్పుడు నేను అవిశ్వాస స్థితిలో స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంతో యుద్ధము చేశాను. నేడు మిమ్ములను ఢీకొనుటలో నేను వెనుకడుగు వేయగలనా? ఇలా అన్న తర్వాత సైన్యము వైపు చూసి మరణించుటకు ఎవరు ప్రతిజ్ఞ చేస్తారని అడిగిరి.

నాలుగు వందల మంది మరణించుటకు ప్రతిజ్ఞ చేసిరి. వీరిలో జరార్ బిన్ అజ్‌ద్ కూడ వుండిరి. ఎంత స్థిరత్వముతో యుద్ధము చేశారనగా అందరికందరు అక్కడే హతమైరి. ఇక్రమ మృతదేహం మృతుల గుంపులో లభించెను. కొన ఊపిరితో వుండిరి. ఖాలిద్ తమ తొడలపై వారి తల పెట్టుకొని వారి నోట్లో నీళ్ల చుక్క పోసి ఇట్లనిరి. అల్లాహ్ ప్రమాణముగా! మనము అమరులం కాలేమనే ఉమర్ ఊహ పొరపాటైనది. సారాంశమేమనగా ఇక్రమహ్ వారి సహచురులు హతమైనారు కాని రోముల వేలాది మందిని నాశనం చేసిరి.

ఖాలిద్ దాడులు వారి శక్తిని మరింత క్షీణింపజేసెను. విధిలేక వారు వెనక్కి జరగవలసి వచ్చెను. ఖాలిద్ వారిని బలవంతముగా వెనుకకు జరుపుతూ పోయి చివరికి సైనికాధికారి దరన్జార్ వరకు చేరుకొనిరి. మా కండ్లు విజయమును చూడనిచో ఓటమిని కూడ చూడకూడదని దరన్జార్ రోమ్ అధికారులు కండ్లపై వస్త్రములు కప్పుకొనిరి. సరిగ్గా అదే సమయములో అనగా కుడి వైపు వరుసలలో భీకర యుద్ధము జరుగుతుండగా రోముల కుడివైపు వరుసల నాయకుడు ఇబ్నె ఖనాతీర్ మైసరహ్‌పై దాడి చేసెను. దురదృష్టవశాత్తు ఈ భాగములో అధికంగా లహెమ్ మఘ్సాన్ తెగల ప్రజలు వుండిరి. వీరు సిరియా చుట్టు ప్రక్కల ప్రాంతాలలో నివాసముంటూ చాలా కాలము నుండి రోములకు పన్ను చెల్లిస్తుండిరి. ట్యాక్స్ చెల్లించేవారు. రోముల భయము వారి మనసులలో వున్నందున ప్రభావితులై మొదటి దాడిలోనే వారు వెనక్కి జరిగిరి. ముస్లిములు అయినను గత భయమే కొనసాగుతుండెను. కావున భయానికి గురై వెనుకడుగు వేసిరి. కాని సైనికాధికారులు ధైర్యమును ప్రదర్శించిరి. ఒక వేల అధికారులు కూడ పిరికితనం ప్రదర్శించినచో యుద్ధము ముగిసిపోయేది. పారిపోతున్నవారిని వెంబడిస్తు రోములు గుడారాల వరకు చేరుకున్నారు. ఈ స్థితిని చూసి స్త్రీలు నిస్సంకోచంగా బయటికి వచ్చిరి. వారి సాహసము వలన క్రైస్తవులు ముందుకు రాలేకపోయిరి. సైన్యము ఓటమి అంచుల వరకు చేరుకొనెను. కాని అధికారులలో ఖుబాస్ బిన్ అషీమ్, సయీద్ బిన్ జైద్, యజీద్ బిన్ అబూసుఫ్యాన్, అమర్ బిన్ ఆస్, షర్‌హబీల్ బిన్ హసనహ్ వీరత్వము ప్రదర్శిస్తుండిరి. ఖుబాస్ చేతుల మీదుగా ఖడ్గములు, బర్చీలు విరిగి పడుతుండెను. కాని వారి నుదుట అలసత్వము కనిపించేదికాదు. బర్చీ విరిగి పడిపోయినచో మరణించేంత వరకు రణరంగమును విడిచి పెట్టనని అల్లాహ్‌తో ప్రతిజ్ఞ చేసిన వ్యక్తికి ఎవరైనా బర్చి ఇవ్వగలరా! అని అనేవారు. అప్పుడు ప్రజలు ఖడ్గము లేదా బర్చి తీసుకొచ్చి వారి చేతిలో పెట్టేవారు. అనంతరం వారు మరల సింహం వలె శత్రువులపై దాడి చేసేవారు. అబుల్‌ఆవర్ అశ్వము నుండి దిగి తమ వెనుక సైన్యమునుద్దేశించి ఇట్లనిరి. సహనము, స్థిరత్వముతోనే ఇహలోకములో గౌరవము, పరలోకములో కరుణ లభించును. ఈ ధనమును కోల్పోకుండా చూడండి. సయీద్ బిన్ జైద్ కోపముతో మోకాళ్ళ మీద నిలబడి వుండిరి. రోములు వారి వైపు రాగానే వారు పులి వలె ఎగిరి ముందున్న సైనిక నాయకుణ్ణి హతమార్చిరి. ముఆవియ సోదరుడైన యజీద్ బిన్ అబూసుఫ్యాన్ చాలా నిలకడగా యుద్ధము చేస్తుండిరి. దైవికముగా సైనికులను ఉత్తేజపరుస్తున్న వారి తండ్రి అక్కడికి చేరుకొనిరి. కుమారుణ్ణి చూసి ఇట్లనిరి. ఇప్పుడు మైదానములో ఒక్కొక్క వీరుడు ధైర్య సాహసాలను ప్రదర్శిస్తున్నాడు. నవ్వు సైనికాధికారివి. సైనికుల కంటే ఎక్కువ ధైర్యము చూపవలసిన బాధ్యత నీపై వున్నది. నీ సైన్యములోని ఒక్క సైనికుడు కూడ నీకంటే ఎక్కువ యుద్ధము చేసినచో అది నీ కొరకు సిగ్గుపడాల్సిన సందర్భం. రోములు నలు వైపుల చుట్టుముట్టినను షర్‌హబీల్ పర్వతము వలె నిలబడి వుండిరి. వారు పవిత్ర ఖుర్‌ఆన్ ఈ సూక్తిని పఠిస్తుండిరి.

ఇన్నల్లాహా ష్తర మినల్ మూమినీన అన్‌ఫుషహుం వ అమ్‌వాలహుం బిఅన్న లహుముల్ జన్నత యుఖాతిలూన ఫి సబీలిల్లాహి ఫయుఖ్తులూన వ యుఖ్తలూన (తౌబహ్ం 111)

అనగా అల్లాహ్ తన మార్గము నందు విశ్వాసులు యుద్ధము చేయుట వలన వారి ప్రాణములను వారి ధనములను వారికి స్వర్గము లభించుననే (వాగ్దానము చేసి) కొనినాడు. కనుక వారు తమ శత్రువులను చంపుదురు, లేదా వారే చంపబడుదురు. దేవునితో వ్యాపారము చేయువారు, దేవుని పొరుగువారయ్యేవారు ఎక్కడున్నారు. ఈ పిలుపు ఎవరి చెవిలో పడెనో అతడు అచేతనంగా తిరిగి వచ్చెను. తద్వారా పారిపోతున్న సైన్యము మరల నిలదొక్కుకొనెను. షర్‌హబీల్ వారిని తీసుకొని ఎంత వీరత్వముతో యుద్ధము చేశారనగా యుద్ధము చేస్తూ ముందుకు వస్తున్న రోములు ఆగిపోయిరి. అటు స్త్రీలు గుడారముల నుండి బయటికి వచ్చి వెనుక నిలబడి అరుస్తూ ఇట్లనేవారు. మైదానము వీడినచో మా ముఖములు చూడకూడదు. యుద్ధములో ఇరు పక్షములు ఇప్పటి వరకు సమానంగా వుండెను. వాస్తవానికి విజయవకాశములు రోములకే అధికంగా వుండెను. ఒక భాగమును ఖైస్ బిన్ హువైరహ్‌కు ఇచ్చి మైసరహ్ వెనుక ఖాలిద్ నియమించిరి. కావున వారు వెనుక నుండి ఒక్కసారిగా వచ్చి భీకర దాడి చేసిరి. తద్వారా రోమ్ నాయకులు చాలా కష్టపడినను వారి సైన్యము నిలబడలేక పోయెను. వరుసలన్ని తలక్రిందులై

**నూరుల్ ఇస్లాం శాఖ:**

**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL / 2016 / 68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 21 oct 2021 Issue No. 42.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

భయాందోళన చెంది వెనుకకు జరిగెను. అదే సమయములో సయీద్ బిన్ జైద్ మధ్య నుండి లేచి దాడి చేసెను. కనుక రోములు దూరము వరకు వెనుకకు జరుగుతూపోయిరి. తుదకు మైదానము చివరలో గల కాలువ వరకు చేరుకొనిరి. కాసేపటిలోనే వారి శవాలు ఆ కాలువను ముంచి వేసెను, ఇటు మైదానము ఖాళీ అయ్యెను. ఈ అతిముఖ్యమైన యుద్ధములో అల్లాహ్ తఆలా ముస్లిములకు విజయము అందించెను.

ఈ యుద్ధములోని ఒక సంఘటన గుర్తుంచుకోదగ్గది. అదేమనగా భీకర యుద్ధము జరుగుతున్నప్పుడు వీర సైనికులైన హబ్బాస్ బిన్ ఖైస్ చాలా వీరోచితంగా యుద్ధము చేస్తుండిరి. అప్పుడే ఎవరో వారి కాలుపై ఖడ్గముతో దాడి చేసెను. కావున వారి ఒక కాలు విరిగి పడిపోయెను. హబ్బాస్‌కు అది తెలియనే లేదు. కొంత సమయము తర్వాత తెలియగా నా కాలు ఎక్కడున్నదని వెతుకుతుండిరి. కాలు ఎక్కడున్నదో చూడవలెనని వారికి ఆలోచన కలిగినప్పుడు చూడగా వారి కాలు కనిపించనే కనిపించలేదు. వారి వర్గపు ప్రజలు ఈ సంఘటనపై ఎల్లప్పుడు గర్వపడేవారు.

రోములు ఎందరు హతమైనారో వారి సంఖ్య గురించి భిన్నాభిప్రాయములు వున్నాయి. తబ్రి, అజ్దీ వ్రాశారు. ఒక లక్ష కంటే ఎక్కువ అని అజ్దీ వ్రాసెను. 70 లక్షలని బలాజరీ వ్రాసెను. ముస్లిములు మూడు వేల మంది అమరులైనారు. వీరిలో ఇక్రమ, జరార్ బిన్ అజ్‌హర్, హష్షామ్ బిన్ ఆసీ, హాబ్బాన్ బిన్ సయీద్ మొదలగు వారుండిరి. ఖైసర్ అంతాకియాలో వుండెను. అతనికి ఓటమి వార్త అందగానే ఖుస్తున్తునియాకు వెళుటకు సన్నాహాలు చేసుకొనెను. సిరియా నుండి అతడు వెళ్తున్నప్పుడు ఓ సిరియా! వీడ్కోలు అని పలికెను. హజ్రత్ ఉమర్‌కు విజయ శుభవర్తా వ్రాసి అబూఉబైదహ్ పంపెను. తోడుగా ఒక సంక్షిప్త బృందము పంపెను. వారిలో హుజైఫహ్ బిన్ యమాన్ కూడ వుండిరి. హజ్రత్ ఉమర్ యర్మూక్ వార్తకు నిరీక్షిస్తు చాలా రోజుల నుండి నిద్రించలేదు. విజయవార్త అందిన వెంటనే సజ్దాలో పడి దేవునికి కృతజ్ఞతలు తెలిపిరి.

(అల్ ఫారూఖ్ షబ్లీ నుఅమాన్ పుట 119-130, దారుల్ ఇషాఅత్ కరాచి 1991)( అల్ ఇక్తఫా బిమా తజ్‌మినా మన్ ముఘాజి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ వ సలాసతుల్ ఖులఫాఅ సంపుటి 2, పుట 271, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ హిజ్రి 1420) (ఫతుహు ష్షామ్ వాఖ్ది సంపుటి 1, పుట 242, మక్తబతు తౌఫిఖియ మిసర్ 2008) ( తారీఖే తబ్రీ లి ఇబ్నే జరీర్ సంపుటి 2, పుట 338, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1987) (తారీఖే ఇస్లాం కి బహాదుర్ ఖవాతీన్ పుట 116, మైలాన సనా ఉల్లాహ్ సఅద్ షజాఅ ఆబాది, మక్తబ ఉమర్ ఫారూఖ్ కరాచి, 2011) ( అల్ బిదాయత్ వన్నిహాయతు సంపుటి 9, పుట 560, దారే హజర్ 1998).

యర్మూక్ కొరకు హామస్ నుండి ఇస్లామీ సైన్యములు తాత్కాలికంగా వెళ్లవలసివచ్చెను. కావున వారి నుండి తీసుకోబడిన పన్ను తిరిగి వారికి చెల్లించబడెను. దీనిని ప్రస్తావిస్తు హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లనిరి. అనుచరులు రోముల ప్రభుత్వముతో తలపడిరి. ముందుకు వెళ్తు వెళ్తు క్రైస్తవుల ధార్మిక ప్రాంతమైన యురోషిలంను వశపరచుకొనిరి. అనంతరం అక్కడి నుండి కూడా ముందుకు వెల్లడం మొదలు పెట్టిరి. తమ ధార్మిక కేంద్రము ముస్లిముల వశమైనదని చూచి క్రైస్తవులు వారిని అక్కడి నుండి తీసివేయాలని చివరి ప్రయత్నం చేయుటకు సంకల్పించిరి. నలువైపుల ధార్మిక ప్రకటనలు చేసి క్రైస్తవులలో ఉద్రేకము నింపిరి. భారీ సైన్యములను సమకూర్చుకొని ఇస్లామీయ సైన్యముపై దాడి చేయుటకు సన్నాహాలు మొదలు పెట్టిరి. వారి ఈ తీవ్రమైన దాడిని చూసి వారి కంటే చాలా తక్కువ సంఖ్యలో వున్న ముస్లిములు తాత్కాలికంగా వెనుకకు జరుగుటకు తీర్మానించిరి. ఇస్లామీ సైనికాధికారి హజ్రత్ ఉమర్‌కు ఇట్లు వ్రాసెను. శత్రువుల సైన్యము ఎంతో ఎక్కువ మన సైన్యము చాలా తక్కువగా వున్నందున శత్రువులతో తలపడుట మన సైన్యమును నాశనము చేసుకొనుటయే అగును. కావున మీరు అనుమతించినచో యుద్ధ సైనికుల వరుసులను సక్కగా చేసుకొనుటకు, యుద్ధ వైశాల్యమును చిన్నగా చేసుకొనుటకు ఇస్లామీ సైన్యము వెనుకకు జరిగి మొత్తం సమూహమును ఏకము చేసుకొని ఎదురించవచ్చును. మేము వశపరచుకున్న ప్రాంతాల ప్రజల నుండి పన్ను వసూలు చేసినాము. ఇప్పుడు ఆ ప్రాంతాలను వీడుటకు మీరు అనుమతి ఇచ్చినచో ఆ పన్నును ఏమి చేయాలో కూడ తెలుపండని వ్రాసెను. హజ్రత్ ఉమర్ ఇట్లు సమాధానమిచ్చిరి. యుద్ధ వైశాల్యమును తగ్గించుకొనుటకు, ఇస్లామీయ శక్తిని సమకూర్చుకొనుటకు వెనుకకు జరుగుట ఇస్లామీ బోధనలకు విరుద్ధం కాదు. ఆయా ప్రాంతాల ప్రజల నుండి వారిని ఇస్లామీయ సైన్యము వారిని రక్షించునని పన్నులు వసూలు చేసిరి. ఇస్లామీయ సైన్యము వెనుకకు జరిగినప్పుడు వారికి రక్షణ అందించలేరనే విషయము స్పష్టమగుతుంది. కావున ఎవరెవరితో పన్ను వసూలు చేశారో వారికి తిరిగి ఇచ్చి వేయండి. హజ్రత్ ఉమర్ నుండి ఈ ఆదేశము అందినప్పుడు ఇస్లామీయ సైన్యాధ్యక్షుడు ఆయా ప్రాంతాల బాధ్యులను, వ్యాపారులను, ఇతరులను పిలిపించుకొని వారితో వసూలు చేసిన నగదులను తిరిగి వారికి ఇచ్చివేసిరి. అప్పుడు వారికి ఇట్లు చెప్పబడెను. ఇస్లామీయ సైన్యము మీకు రక్షణ కల్పించుననే నిబంధనతోనే మీ నుండి నగదు వసూలు చేయబడెను. కాని ఇప్పుడు మేము శత్రవుల సంఖ్య కంటే చాలా తుక్కువ వున్నందున మేము బలహీనంగా వున్నామని భావిస్తు కొంత కాలము వరకు తాత్కాలికంగా మేము వెనుకకు వెళ్తున్నాము. దీని వలన మేము మీకు రక్షణ కల్పించలేము. అందుకే మేము మీ నగదులను మా వద్ద వుంచుకొనుట మంచిది కాదు.

ఇటువంటి ఉదాహరణను ప్రపంచ చరిత్రలో ఏ రాజు ప్రదర్శించలేదు. రాజులు ఒక ప్రాంతమును వీడుతున్నప్పుడు వసూలు చేసిన పన్నులను తిరిగి ఇచ్చే బదులు ఆ ప్రాంతములను మరింత దోచుకుంటారు. ఇప్పుడీ ప్రాంతములు వేరే వారి చేతిలో వెళున్నాయి కనుక ఎంత లబ్ది పొందగలమో అంత లబ్ది పొందండి. ఇకముందు వారు అక్కడ వుండరు కనుక అపనిందకు కూడ భయపడరు. ఏదేని గొప్ప క్రమశిక్షణ గల ప్రభుత్వమున్నచో రహస్యముగా అక్కడి నుండి తమ సైన్యములను వెనక్కి రప్పించుకుంటారు. ఎక్కువ దోచుకోరు. కాని ఇస్లామీయ సైన్యము చూపించిన ఆదర్శము ప్రపంచము పుట్టినప్పటి నుండి హజ్రత్ ఉమర్ కాలములోనే కనిపించెను. విచారముగా తెలుపనదేమనగా తర్వాతి కాలమును కూడ కలుపుకున్నను విజయులైన వారు తాము వీడుతున్న ప్రాంత ప్రజల వసూలైన పన్నును, ధనమును, మామూళ్లను తిరగి ఇచ్చినట్లు ఎక్కడా కనిపించదు. దీని ప్రభావము అక్కడి క్రైస్తవులపై ఎంత పడినదనగా ముందుకు వస్తున్న సైనికులు వారి స్వంత మతస్తులైనను, దాడి చేస్తున్న జర్నళ్లు, కర్నల్లు, అధికారులు వారి జాతీయులైనను, సైనికులు వారి సోదరులు, బంధువులు అయినను క్రైస్తవులు ఈ యుద్ధమును ధార్మిక యుద్ధమని చిత్రీకరించినను, క్రైస్తవుల కేంద్రమును ముస్లిములు వశపరచుకున్నందుకు తిరిగి వారి కొరకు స్వతంత్రమగుతున్నను క్రైస్తవ స్త్రీ, పురుషులు గృహముల నుండి బయటికి వచ్చి రోధిస్తు ముస్లిములు మరల తిరిగి రావలెనని ప్రార్థనలు చేస్తుండిరి. (ఖుత్బాతే మహ్మూద్ సంపుటి 24, పుట 15-17)

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు తఆలా అన్‌హుకు చరిత్రపై గట్టి పట్టు వుండెను. హజ్రత్ ఉమర్‌ను అడిగిన తర్వాతనే ఈ పన్నులు మొదలగు ధనము తిరిగి ఇచ్చిరని వారి అభిప్రాయము.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇక్రమ గురించి ఇట్లు తెలిపిరి. హజ్రత్ ఉమర్ కాలములో యర్మూక్ యుద్ధము జరిగెను. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాణములు ప్రమాదములో వున్నప్పుడు, ముస్లిములు అధికంగా హతమగుతున్నప్పుడు ఇస్లామీయ కమాండర్ ఇన్ చీఫ్ హజ్రత్ అబూ ఉబైదహ్ బిన్ అల్‌జర్రాహ్ ఇట్లనిరి. సంఖ్యలో తక్కువ వున్నను కొందరు వీర సైనికులు ప్రాణాలకు తెగించి రోముల సైన్యముపై దాడి చేసి భయము పుట్టించాలని నేను ఆశిస్తున్నాను. అప్పుడు హజ్రత్ ఇక్రమ ముందుకు వచ్చి హజ్రత్ ఉబైదహ్‌తో ఇట్లు మనవి చేసిరి. నా ఇష్టము ప్రకారము కొందరిని ఎన్నుకునే అవకాశము నాకు ఇవ్వండి. నేను వారిని తీసుకొని శత్రువుల మధ్య భాగముపై దాడి చేసి, వారి సైనికాధికారులను హతమార్చుటకు ప్రయత్నిస్తాను. అప్పుడు రోముల సైనికాధికారి చాలా వీరోచితంగా పోరాడుతుండెను. ముస్లిములపై విజయము సాధించినచో తన కుమార్తె వివాహము అతనితో జరిపించునని, సగం పరిపాలన అతనికి అప్పగించునని రాజు వాగ్దానము చేసి వుండెను. ఈ ఆశ వలన అతడు చాలా ఉద్రేకములో వుండెను. తన స్వంత మరియు రాజు సైన్యమును తీసుకొని మైదానములో దిగెను. అతడు సైనికులతో పెద్ద మొత్తములో నగదు ఇస్తానని వాగ్దానము కూడ చేసెను. కావున రోమ్ సైనికులు కూడ ప్రాణాలకు తెగించి పోరాడుతుండిరి. రోమ్ సైన్యము ముస్లిములపై దాడి చేసినప్పుడు ఆ సైనికాధికారి సైన్యం మధ్యలో వుండెను.

ఇక్రమ నాలుగు వందల మందిని తీసుకొని సైనిక మధ్య భాగములో దాడి చేసెను. వారి సహరచులలో ఒకరు ఆ సైనికాధికారిపై దాడి చేసి క్రింద పడవేసెను. ఎదురుగా లక్షల సైనికులుండిరి. కాని వీరు కేవలం నాలుగు వందలు మాత్రమే వుండిరి. కనుక పోరాటం సులభంగా లేకుండెను. ఆ సైనికాధికారుణ్ని వీరు హత్య చేసిరి. కావున వారి సైన్యము కూడ చెల్లాచెదురై పోయెను. కాని శత్రువు వీరిపై విరుచుకుపడెను. కొందరు తప్ప అందరు అమరులైరి. వీరిలో పన్నెండు మంది తీవ్రంగా గాయపడిరి. ముస్లిం సైన్యముకు విజయము లభించినప్పుడు వారిని అన్వేషిండం మొదలు పెట్టారు. ఆ పన్నెండు క్షతగాత్రులలో హజ్రత్ ఇక్రమ కూడ వుండెను. ఒక ముస్లిం సైనికుడు వారి వద్దకు వచ్చెను. అప్పుడు వారి పరిస్థితి చాలా అచేతనంగా వుండెను. సైనికుడు ఇట్లనెను. ఇక్రమ నా వద్ద నీటి సంచి వున్నది. నువ్వు కొన్ని నీళ్లు త్రాగు. వారు ముఖము త్రిప్పి చూడగా దగ్గరలోనే హజ్రత్ అబ్బాస్ కుమారుడు ఫజల్ వుండెను. వారు కూడ తీవ్రంగా గాయపడి వుండిరి. కనుక నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంకు బద్ధ శత్రువుగా వున్నప్పుడు వారికి సహకరించిన, వారి సంతానము దాహముతో మరణిస్తుండగా నేను నీళ్లు త్రాగి బ్రతికి వుండడం నాకు ఇష్టం లేదు, మొదట వారికి నీళ్లు త్రాగించండని ఇక్రమ బదులిచ్చిరి. ఏమైనా మిగిలినచో నాకు తీసుకొనిరా! కనుక ఆ ముస్లిం ఫజల్ వద్దకు వెళ్లగా వారు మరొక క్షతగాత్రుని వైపు సంజ్ఞ చేసి, మొదట వారికి త్రాగించండి, నా కంటే ఎక్కువ అతనికి అవసరమ్మున్నదనిరి. అతడు ఆ క్షతగాత్రుని వద్దకు చేరుకోగా అతడు మరొక క్షతగాత్రుని వైపు సంజ్ఞ చేసి, అతనికి నా కంటే ఎక్కువ అవసరమున్నదని చెప్పెను. ఇలా అతడు ఏ క్షతగాత్రుని వద్దకు చేరుకున్నా అతడు మరొకరి వద్దకు పంపేవారు. అలా అతడు చివరి క్షతగాత్రుని వద్దకు చేరుకోగా అతడు మృతి చెందెను. అతడు ఇక్రమ వద్దకు చేరుకోగా వారు కూడ మృతి చెంది వుండిరి. ఇలా మిగతా క్షతగాత్రుల పరిస్థితి వుండెను. అతడు ఎవరి వద్దకు వెళ్లినా అతడు మృతి చెంది వుండెను. (హర్ అహ్మది ఔరత్ అహ్మదియ్యత్ కి సదాఖత్ కా జిందా నిషాన్ హై. అన్వారూల్ ఉలూమ్ సంపుటి 26, 229-231)

ఈ యుద్ధ ఫలితము ఇట్లుండెను. అల్లాహ్ తఆలా ఇలా విజయము ప్రసాదించెను. ఏది ఏమైనప్పటికి ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. ఇక ముందు కూడ ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్.

---ఖుత్బా సానియా---

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz